## రిపోర్టర్లు కావలెను

ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలను అందిస్తూ అనతికాలంలోనే ప్రజాదరణ పొందిన'తొలి ఆకాంక్ష' దినపత్రికకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో పని చేయడానికి జిల్లాల వారిగా బ్యూరోలు, నియోజకవర్గాల వారిగా స్టాఫ్ రిపోర్టర్లు, మండల వారిగా కంట్రిబ్యూటర్లు కావలెను.

సెల్ :8333818121.9908333465

మీ బయోడేటా పై నంబర్లకి వాట్సప్ ద్వారా పంపగలరు

# తొలి ఆకాంక్ష

TGTEL/25/A1964

akankshanews.com

తెలుగు సంచలన దిన పత్రిక

## రిపోర్టర్లు కావలెను

సామాన్యుడికి అండగా,ప్రశ్నించే గొంతుకగా, ప్రజా చైతన్యమే లక్ష్యంగా సూతనంగా ప్రారంభమైన 'తొలి ఆకాంక్ష' దినపత్రికలో పనిచేయడానికి కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల, మంచిర్యాల,ఖమ్మం, ఆసిఫాబాద్,ఆదిలాబాద్,జగిత్యాల,జయశంకర్ భూపాలపల్లి,కామారెడ్డి, ములుగు, రంగారెడ్డి,భద్రాద్రి కొత్తగూడెం,జోగులాంబ గద్వాల,మహబూబ్‌నగర్,నాగర్‌కర్నూల్, మెదక్, నల్గొండ,నిర్మల్, నారాయణపేట,సూర్యాపేట,వికారాబాద్,వనపర్తి, వరంగల్, యాదాద్రి భువనగిరి,హన్మకొండ జిల్లాలో పని చేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా

స్టాఫ్ రిపోర్టర్లు | మండల | నియోజకవర్గ రిపోర్టర్లు కావలెను

Contact Number : 9908333465.8333818121

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక : 85 ఎడిటర్ :పెనుగొండ సతీష్ బుధవారం 5 నవంబర్ 2025 పేజీలు 8 వెల 5.00





## సిఎం రేవంత్‌తో
# జర్మన్ కాన్సూల్ బృందం భేటీ
### డ్యుయిష్ బోర్స్ కంపెనీ విస్తరణపై వివరణ

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 4 :ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో జర్మనీ కాన్సుల్ జనరల్ మైకేల్ హాస్పర్ బృందం భేటీ అయ్యింది. డ్యుయిష్ బోర్స్ కంపెనీ విస్తరణలో భాగంగా హైదరాబాద్ లో తమ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్ ని హైదరాబాద్ లో ప్రారంభిస్తున్నట్లు ముఖ్యమంత్రికి జర్మనీ బృందం వివరించింది. ఈ కేంద్రాన్ని ఏర్పాటుకు హైదరాబాద్ ను ఎంచుకున్నందుకు జర్మనీ బృందానికి సీఎం రేవంత్ రెడ్డి ధన్యవాదాలు 2లో

## 54 శాతం జనాభా వ్యవసాయంపై
# ఆధారపడి జీవనం

- వ్యవసాయం మనజీవన విధానంలో భాగం
- దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉంది
- 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో ప్రపంచంలోనే తొలిస్థానం
- అగ్రి బిజినెస్ అవార్డుల ప్రదానంలో కేంద్రమంత్రి కిషన్ రెడ్డి




(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 4 : దేశంలో ఎన్ని మార్పులు వచ్చినా.. వ్యవసాయం ఇప్పటికీ మన జీవన విధానంలో భాగమేనని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. దేశంలోని 54 శాతం జనాభా ఇప్పటికీ వ్యవసాయంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారని చెప్పుకొచ్చారు.వ్యవసాయ రంగం దేశ జీడీపీలో 18 శాతం భాగస్వామ్యం కలిగి ఉందని వివరించారు. అగ్రి బిజినెస్ అవార్డులు ఇవ్వడం ద్వారా భారతదేశ వ్యవసాయరంగానికి ఎనలేని సేవలుఅందిస్తున్న రైతులకు,ఇన్నోవేటర్స్, అగ్రిప్రెన్యూర్స్‌ని గౌరవించు కోవడమేనని పేర్కొన్నారు. మంగళవారం 2లో

## ఉమ్మడి వరంగల్ జిల్లాలో
# మరోమారు వర్షం

- అకాల వర్షంతో తడిసిపోయిన పత్తి, వరిధాన్యం
- హైదరాబాద్‌లో పలుచోట్ల కురిసిన వర్షం



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్/ వరంగల్, నవంబర్ 4 : ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు ప్రాంతాల్లో ఉరుములతో వర్షాలు దంచి కొట్టాయి. మంగళవారం ఉదయం నుంచి కుండపోత వానలు కురిశాయి. వరంగల్ నగరంలో ఒక్కసారిగా వాతావరణం మారింది. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం కురిసింది. సుమారు అరగంట పాటు కురిసిన కుండపోత వర్షానికి నగర రహదారులు చెరువులను తలపించాయి. దీంతో పలు చోట్ల ట్రాఫిక్ జామ్ అయింది. వాహనదారులు ఇబ్బందులు పడ్డారు. వర్షానికి ఎనుమాముల మార్కెట్‌లో పత్తి, మొక్కజొన్న తడిసిపోయింది. దీంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల ఏర్పడ్డ 'మొంథా' తుపాను ముంపు నుంచి ఇంకా వరంగల్, హనుమకొండ, కాజీపేట 2లో




## తెలంగాణలో
# క్రీడా ప్రోత్సాహక విధానాలు
### - బ్యాడ్మింటన్ పోటీలు ప్రారంభించిన మంత్రి వాకిటి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 4 : తెలంగాణ ప్రభుత్వ క్రీడా ప్రోత్సాహక విధానాల వల్లనే పలు జాతీయ, అంతర్జాతీయ క్రీడా పోటీలకు హైదరాబాద్ వేదికగా మారుతోందని రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో జరిగిన 'తెలంగాణ ఇండియా ఇంటర్నేషనల్ చాలెంజ్ 2025' బ్యాడ్మింటన్ పోటీలను మంత్రి శ్రీహరి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 2లో

# జూబ్లీహిల్స్‌లో 30వేలతో గెలుపు

### - చెల్లిని గెంటేసిన నీచుడు కెటిఆర్
### - రహమత్ నగర్ రోడ్‌షోలో సిఎం రేవంత్



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 4 : జూబ్లీహిల్స్‌లో 30 వేల మెజార్టీతో కాంగ్రెస్ జెండా ఎగరబోతుందనిసీఎం రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక నేపథ్యంలో భాగంగా మంగళవారం సీఎం రేవంత్ రెడ్డి రహమత్ నగర్ లో రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ ఓటర్లను ఉద్దేశిస్తూ ప్రసంగం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. ఉప ఎన్నికలు వచ్చాయి.. మా అభ్యర్థి చనిపోయారు? ఆయన సతీ మణికి ఓటేయండి అని అడుగుతున్నారని, పట్నం వచ్చిన పేదలకు ఉద్యోగ.. ఉపాధి అవకాశాలు కల్పించిన వ్యక్తి పీజేఆర్ అన్నారు. పీజేఆర్ ఆడబిడ్డల కోసం కృష్ణ జలాలు హైదరాబాద్ తీసుకు వచ్చారని, పేదలకు ఇండ్ల స్థలాలు ఇచ్చింది పీజేఆర్ అని రేవంత్ రెడ్డి అన్నారు. అలాంటి పీజేఆర్ చనిపోతే.. ప్రత్యర్థిగా ఉన్న చంద్రబాబు కూడా పీజేఆర్ కుటుంబానికి మద్దతు ఇచ్చారని, కానీ కేసీఆర్ మాత్రం.. సెంటిమెంట్ లేదు.. ఏకగ్రీవం ఇచ్చేదిలేదని పీజేఆర్ కుటుంబం మీద పోటీకి పెట్టార 2లో

## అప్పుడు మా ఇళ్ల ముందు నిలబడి ఏడుస్తూ
# ఓట్లు అడిగినప్పుడు
# రేకుల ఇండ్లు గుర్తుకు రాలేదా..

### - మామిడి మామిడి చెట్టు కింద నాయకులు బెదిరింపులకు గురి చేయడం మానుకోవాలి...
### - హనుమాన్ నగర్ కు చెందిన రేడియం శ్రీను ఘాటు వ్యాఖ్యలు



గోదావరిఖని. నవంబర్ 04 (ఆకాంక్ష) : ప్రజల వ్యతి రేకతను మూట కట్టుకున్న ఏ రాజకీయ నాయకుడైన ప్రజా ఆగ్రహానికి గురికాక తప్పదు. వేము అధికారంలో ఉన్నాం వేము చెప్పినట్లే వినాలి.. అనే ధోరణిలో తమ నాయ కులతో ప్రజలను ఇబ్బందుల కు గురిచేసిన ఏ నాయకుడు కూడా రాజకీయాల్లో రాణిం చినట్లు చరిత్రలోనే లేదు.. ప్రజల మనసును గెలుచుకునే నాయకులు, చిరకాలం ప్రజల గుండెల్లో నిలిచి పోతారనేది చరిత్ర చెప్పిన సత్యం.. ఎవరిని అయిన ఒక్క సమయం, సందర్భం వరకు మాత్రమే ఓపిక ఉంటుంది. అదే ప్రజల ఓపికను పరీక్షిస్తే ఎవరో ఒకరు, ఎప్పుడో అప్పుడు తిరగబడి నిలదీసే రోజు వస్తుందనేది బహిరంగ రహస్యం. రాజకీయాల్లో ఏమి చేసినా చెల్లుతుంది అనే భావనతో వెళ్లే నాయకులకు ఏదో ఒక రోజు గుణపాఠం తప్పదు, అ గుణపాఠం ఒకడితో మొదలై వందలు వేల సంఖ్యలతో ఒకటయ్యే రోజు వస్తుంది. అనడానికి రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలే నిదర్శనంగా చెప్పవచ్చు. ఎక్కడ ఏది జరిగినా ప్రజలు ప్రశ్నించడం లేదని అనుకుంటే మన పొరపాటు జరిగినట్టే అని ఓ వ్యక్తి నిరూపించాడు. ఏకంగా ఎమ్మెల్యేకు అధికారులకు వ్యతిరేకంగా గళం విప్పాడు.. జరుగుతున్న పరిణామాలను ప్రశ్నించాడు. ఆరోజు ఆ ఒక్కడితో మొదలైన రాజకీయ యుద్ధం... 2లో

# డ్రగ్స్ వాడకం... వ్యాపారంలో డాక్టర్

### - ముషీరాబాద్ డాక్టర్ నిర్వాకం
### - దాడిచేసి డ్రగ్స్ స్వాధీనం చేసుకున్న పోలీసులు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 4 : ముషీరాబాద్‌లో ఓ వైద్యుడి ఇంట్లో డ్రగ్స్ పట్టుబడటం తీవ్ర కలకలం రేపుతోంది. దాదాపు మూడు లక్షల విలువైన డ్రగ్స్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. డాక్టర్‌ను అరెస్ట్ చేసిన పోలీసులు మరో ముగ్గురిపై కేసు నమోదు చేశారు. ముగ్గురు యువకులతో కలిసి జాన్ పాల్ అనే డాక్టర్ 2లో

# చేవెళ్ల బస్సు ప్రమాద ఘటన

### - సుమోటోగా కేసు నమోదు చేసిన మానవహక్కుల సంఘం




(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,నవంబర్ 4 : రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో జరిగిన బస్సు ప్రమాద ఘటన ఎన్నో కుటుంబాల్లో విషాదాన్ని నింపింది. తమ వారిని కోల్పోయి కుటుంబ సభ్యులు గుండెలవిసేలా రోదించారు. చేవెళ్ల బస్సు ప్రమాద ఘటనను రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేసింది. మీడియా ఛానల్స్, పలు పత్రికల్లో వచ్చిన కథనాల ఆధారంగా కమిషన్ చర్యలు తీసుకుంది. ఈ సంఘటనపై డిసెంబర్ 15లోగా సమగ్ర నివేదిక సమర్పించాలని రోడ్లు రవాణా, భవనాల శాఖ, హోంశాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీలకు కమిషన్ ఆదేశాలు జారీ చేసింది. రంగారెడ్డి జిల్లా కలెక్టర్, ఆర్టీసీ ఎండీ, నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా హైదరాబాద్ రీజినల్ ఆఫీసర్ కు కూడా నివేదిక సమర్పించాలని హెచ్‌ఆర్‌సీ ఆదేశించింది. 2లో

## ఒక్క అవకాశం ఇస్తే
# తెలంగాణ సర్వనాశనం

### - జూబ్లీహిల్స్ ప్రచారంలో రేవంత్‌పై కెటిఆర్ విమర్శలు



(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 4 : రేవంత్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. తెలంగాణను దివాళా తీయించారని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు సంచలన వ్యాఖ్యలు చేశారు. మంగళవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కేటీఆర్ రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా కేటీఆర్ ప్రసంగించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్‌కి ఒక్క ఛాన్స్ ఇవ్వాలని రేవంత్ రెడ్డి 2లో

# జాబ్ క్యాలెండర్ హామీలతో మోసం

- ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదు
- నిరుద్యోగులను నిండా ముంచారు
- జనంబాటలో జాగృతి అధ్యక్షురాలు కవిత



(ఆకాంక్ష న్యూస్)

ఆదిలాబాద్,నవంబర్ 4 : జాబ్ క్యాలెండర్ ఇస్తామన్న హామీలతో అధికారంలోకి వచ్చిన రేవంత్ సర్కార్,అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్క కొత్త ఉద్యోగ నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ప్రభుత్వంపై 2లో

# జూబ్లీహిల్స్‌లో 30వేలతో గెలుపు

మొదటిపేజీ తరువాయి

న్నారు. పీజేఆర్ కుటుంబంనీ కేసీఆర్ తన ఇంటి ముందు మూడు గంటలు కూర్చోపెట్టిన దుర్మార్గుడు కేసీఆర్ అని ఆయన మండిపడ్డారు. అంతేకాకుండా.. 'పాలేరులో రాంరెడ్డి వెంకట్ రెడ్డి చనిపోతే.. నారాయణపేట లో కృష్ణారెడ్డి చనిపోతే పోటీ పెట్టింది కేసీఆర్ కాదా.. ఆనాడు చేసిన తప్పులకు బీఆర్ఎస్ నేతలు క్షమాపణ చెప్పాలి. ఆడబిడ్డ ఎవరికైనా ఆడబిడ్డనే.. నీ సొంత చెల్లెలి కి వాటా ఇవ్వాల్సి వస్తుందని చెల్లిని బయటకు పంపిన కసాయి కేటీఆర్ కాదా.. అని కెటిఆర్‌ను ఉద్దేశించి విమర్శించారు. సొంత చెల్లెల్ని బయటకు గెంటేసి నీచుడు కేటీఆర్.. మీ సొంత అన్న ఇట్లనే అవమానిస్తే.. ఊరుకుంటారా..? వేలకోట్లు కొల్లగొట్టుకున్న వ్యక్తి కేటీఆర్.. పావలా వంతు అయినా.. చెల్లికి ఇవ్వచ్చు కదా.. మహిళా సెంటిమెంట్ గురించి మాట్లాడుతున్నాడు.. ఐదేళ్లు మంత్రి పదవులు ఇవ్వకుండా అవమానించిన ది నువ్వు కాదా..? ఇందిరాగాంధీ దేశాన్ని కాంగ్రెస్ పార్టీ నీ నడపలేదా.. సోనియా గాంధీ.. ప్రియాంక గాంధీ కాంగ్రెస్ నీ నడపడం లేదా..? పదేళ్లలో ఈ పనికి మాలిన వాడు రేషన్ కార్డు ఇచ్చాడా.. ఫార్మ్ హౌస్ లో మీరు ఏమైనా వాటా అడిగారా..? రేషన్ కార్డు ఒక్కటే కదా మీరు అడిగిందని సీఎం రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. మీతోనే నిరంతరం ఉండే



నవీన్ యాదవ్ గెలిస్తే మీ వెంటే ఉండి సమస్యలు పరిష్కరిస్తాడని అన్నారు.

# చేవెళ్లలో ఘోర రోడ్డు ప్రమాదం పట్ల మాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి

(ఆకాంక్ష న్యూస్)

భద్రాద్రి-కొత్తగూడెం, నవంబర్ 4 : చేవెళ్ల మండలం మీర్జాగూడ సమీపంలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదం పట్ల బిఆర్ఎస్ పార్టీ మాజీ లోక్‌సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. తాండూరు నుంచి హైదరాబాద్ వెళ్తున్న ఆర్టీసీ బస్సును కంకర లోడుతో వెళ్తున్న టిప్పర్ ఢీకొట్టడంతో పలువురు మృతిచెందిన విషయం తీవ్రంగా కలిచివేసిందని పేర్కొన్నారు. బాధితుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అధికారులు సహాయక చర్యలు చేపట్టి, గాయపడిన వారికి మెరుగైన వైద్యం అందించాలని నామ కోరారు. ఈ ప్రమాదంలో చనిపోయిన వారి కుటుం బా లకు నష్టపరిహారం తక్షణమే అందించాలన్నారు. భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు జరగకుండా రోడ్డు భద్రతపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ ఓటమి ఖాయం

### - రెండేళ్లలో కాంగ్రెస్ పానలో తెలంగాణ విధ్వంసం
### - రేవంత్ నోటి దురుసుతో కెసిఆర్‌పై అభాండాలు
### - మండిపడ్డ మాజీమంత్రి నిరంజన్ రెడ్డి

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్, నవంబర్ 4 : జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటమి ఖాయమని మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత నిరంజన్ రెడ్డి జోస్యం చెప్పారు. సమైక్య పాలనలో తెలంగాణ రెండు తరాలు నష్టపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వంపై రెండేళ్లకే ఆశలన్నీ పటాపంచలయ్యా యన్నారు. మంగళవారం తెలంగాణ భవన్‌లో నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి.. నీటి విలువ, నోటి విలువ తెలియదన్నారు. ఆయనకు జూబ్లీహిల్స్ ఓటమి భయం పట్టుకుందని విమర్శించారు. జూబ్లీహిల్స్‌లో ఉప ఎన్నికల కోసం ప్రచారం చేస్తోన్నది సీఎం రేవంత్ రెడ్డి మాత్రమేనని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై ఇష్టమెచ్చినట్లు మాట్లాడటమే సీఎం రేవంత్ రెడ్డికి తెలుసునని మండిపడ్డారు. తమ పార్టీ అధినేత కేసీఆర్‌పై కోపంతో మెత్తం వ్యవస్థను నాశనం చేస్తున్నా రంటూ రేవంత్ రెడ్డిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నీళ్ల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డికి నల్గొండ తప్ప ఏమీ తెలియదని ఎద్దేవా చేశారు. పాలమూరు అల్లుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ఆ జిల్లాలోని ప్రాజెక్టును పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. 2014 ముందు వరకు ఎస్ఎల్బీసీని కాంగ్రెస్, టీడీపీలు ఎందుకు పూర్తి చేయ లేదని ఆ యా పార్టీల నేతలను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి ప్రశ్నించారు. ఎస్ఎల్బీసీ విషయంలో అవాస్తవాలు చెప్తుందంటూ కాంగ్రెస్ సర్కార్‌పై మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి నిప్పులు చెరిగారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ మరణంతో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక అనివార్యమైంది. ఈ ఉప ఎన్నిక నవంబర్ 11వ తేదీన జరగనుంది. బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీల మధ్య ప్రధాన పోరు జరగనుంది. ఈ మూడు పార్టీలు తమ తమ అభ్యర్థులను బరిలోకి దింపాయి. ఈ ఎన్నికల్లో ప్రచార జోరు ఉపందుకొంది. ఆ పార్టీల అగ్రనేతలు సైతం రంగంలోకి దిగి.. తమ అభ్యర్థిని గెలిపించాలంటూ ఓటర్లకు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా కీలక హామీలు గుప్పిస్తున్నారు. ఈ ఉప ఎన్నిక ఫలితం నవంబర్ 14వ తేదీన వెలువడనుంది.

# సుక్మా జిల్లాలో భారీగా డంప్ స్వాధీనం

(ఆకాంక్ష న్యూస్)

హైదరాబాద్,నవంబర్ 4 : ఇటీవల లొంగుబాట్లు, ఎన్‌కౌంటర్ల తరవాత పోలీసులు చేపట్టిన గాలింపులు మావోలకు చెందిన భారీ ఆయుధ డంపు లభించింది. సుక్మా అడవుల్లో భద్రతా దళాలు చేపట్టిన ఓ ఆపరేషన్‌లో మావోయిస్టుల ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని స్వాధీనం చేసుకున్నాయి. జిల్లాలోని గోంగూడ -కంచాల అడవుల్లో బలగాలు మంగళవారం కూంబింగ్ చేస్తున్న క్రమంలో మావోయిస్టుల ఆయుధ ఆర్డినెన్స్ ఫ్యాక్టరీని గుర్తించాయి. భద్రతా బలగాలు ఆ ప్రాంతం నుంచి 17 రైఫిల్స్, రాకెట్ లాంచర్లు , ఆయుధాల తయారీ సామగ్రి, పరికరాలను స్వాధీనం చేసుకున్నాయి. ఈ ఘటనను ఎస్పీ కిరణ్ చవాన్ ధ్రువీకరించారు. మావోయిస్టులు జనజీవన స్రవంతిలోకి వచ్చి చక్కటి జీవితాన్ని ప్రారంభించుకోవాలని ఎస్పీ సూచించారు. నిర్వహించేవారు లేకుండా పోయారని తెలుస్తోంది.

# జాబ్ క్యాలెండర్ హామీలతో మోసం

మొదటిపేజీ తరువాయి

తీవ్ర విమర్శలు గుప్పించారు. ఆదిలాబాద్‌లో మంగళవారం జరిగిన జనం బాట కార్యక్రమంలో భాగంగా జిల్లా సెంట్రల్ లైబ్రరీని సందర్శించి నిరుద్యోగులతో మాట్లాడిన ఆమె, ప్రభుత్వంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగులను నమ్మించి మోసం చేశారు. ఎన్నో వాగ్దానాలు చేసి ఒక్కటీ అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లు, నియామకాలను మాత్రమే కొనసాగిస్తున్నారని ఆమె తెలిపారు. డీఎస్సీ, ఫార్మసీ, గ్రూప్స్ కోసం విద్యార్థులు కష్టపడుతున్నారు. కానీ ఎప్పుడు నోటిఫికేషన్ వస్తుందో తెలియని అనిశ్చితి నెలకొంది. ఈ పరిస్థితి మారాలంటే ప్రభుత్వం వెంటనే జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. మొన్నటి గ్రూప్-1 పరీక్షల్లో అనేక తప్పులు జరిగాయని, తెలుగు, ఉర్దూ మీడియం అభ్యర్థులకు అన్యాయం జరిగిందని కవిత ఆరోపించారు. ఇలా కాకుండా క్వాలిటీ ఎగ్జామ్స్ నిర్వహించండి. ప్రతిపక్షాల సహకారం కూడా ఉంటుంది. విద్యార్థుల భవిష్యత్తు కోసం ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించాలని సూచించారు. ఇక్కడ లైబ్రరీలో కనీస వసతులు లేవు. మండలాల నుంచి వచ్చి చదువుకుంటున్న విద్యార్థులకు మిడ్ డే మీల్స్ ఏర్పాటు చేస్తే చాలా ఉపయోగకరం. గతంలో నిజామాబాద్ లైబ్రరీలో జాగృతి తరఫున విద్యార్థులకు లంచ్ ఏర్పాటు చేశాం. రాష్ట్రవ్యాప్తంగా లైబ్రరీల్లో మిడ్ డే మీల్స్ అమలు చేయాలని సూచించారు.

# ఒక్క అవకాశం ఇస్తే తెలంగాణ సర్వనాశనం

మొదటిపేజీ తరువాయి

బతిమిలాడుతున్నారని ఎద్దేవా చేశారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 700 మంది రైతులు ఆత్మహత్య చేసుకునే లాగా చేశారని ధ్వజమెత్తారు. కాంగ్రెస్‌కి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 165 మంది ఆటోడ్రైవర్లు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తెచ్చారని ÷ర్ అయ్యారు. ఆయనకు ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. కేసీఆర్ హయాంలో అద్భుతంగా నడిచిన పాఠశాలలు మూతపడేలాగా చేశారని ఆక్షేపించారు. హస్తం పార్టీకి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. 100 మంది గురుకుల విద్యార్థులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితికి తెచ్చారని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌కి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. ఇవాళ హైదరాబాద్‌లో రియల్ ఎస్టేట్‌ను ఆగం చేశారని విమర్శించారు. ఆయనకి ఒక్క అవకాశం ఇచ్చినందుకే.. హైడ్రా పేరుతో పేదల ఇల్లు కూలగొడుతున్నారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డికి ఒక్క అవకాశం ఇచ్చినందుకే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ఆఖరి స్థానంలో నిలబెట్టారని మాజీ మంత్రి కేటీఆర్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# అప్పుడు మా ఇళ్ల ముందు నిలబడి ఏడుస్తూ ఓట్లు అడిగినప్పుడు రేకుల ఇండ్లు గుర్తుకు రాలేదా..





నేడు పదుల సంఖ్యలో అందరూ ఒక్కటిగా మారి ప్రశ్నించే వరకు వచ్చింది అంటే రానున్న రోజుల్లో రామగుండం రాజకీయాల్లో ఇలాగే ప్రశ్నించే రోజులు ఎన్నో వస్తాయని పలువురు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఆరోజు ఆ నాయకులకు ప్రజలు చెమటలు పట్టించే రోజు వస్తుందనేది రాజకీయ సత్యం. ప్రస్తుతం రామగుండం నియోజకవర్గంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలు రాష్ట్ర మొత్తం రామగుండం అయితే చూసే పరిస్థితులు నెలకొంటున్నాయి. పెద్దపల్లి జిల్లా రామగుండం నియోజకవర్గంలో ఎమ్మెల్యే వేధింపులు, బెదిరింపులపై గోదావరిఖని హనుమాన్‌నగర్‌కు చెందిన రేడియం శ్రీను తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. గత పది నెలలుగా ఎమ్మెల్యే తన అనుచరులను పంపించి తన కుటుంబాన్ని భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆయన ఆరోపించారు. హనుమాన్‌నగర్‌లో తన నివాసం వద్ద మీడియాతో రేడియం శ్రీను మాట్లాడుతూ...ఉదయం నుంచి రాత్రి వరకు మా ఇంటి ఎదుటే ఎక్కడో ఉండేవాడు చౌరస్తాకు వచ్చి మామిడి చెట్టు కింద కూర్చుని మమ్మల్ని భయపెడుతున్నారని రాత్రి రాత్రే డోజర్లు పెట్టి ఇళ్లను కూల్చివేస్తాం, మీ శవాలను బయటకు తీసే వారు ఉండరని బెదిరింపులు చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే తనకు రేకుల షెడ్ల' ఇళ్లు కనిపించకూడదని చెప్తున్నారని జీం1 ఇల్లు కట్టుకోవాలని బెదిరింపులకు గురి చేస్తున్నారని విమర్శించారు.రేకుల ఇల్లు కనిపించకూడదని ఇప్పుడు అంటున్నారు. అప్పుడు మా ఇళ్ల ముందు నిలబడి ఏడుస్తూ ఓట్లు అడిగినప్పుడు మీకు రేకుల ఇండ్లు గుర్తుకు రాలేదా? అని ప్రశ్నించారు. ఆడు ముగాగ్రా బుజ్జి అని సోషల్ మీడియాలో ప్రచారం చేసుకోవడం కాదు. ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు మీ ఇల్లులు కూల్చివేస్తాం. మీ క్వాటర్లను తీసివేస్తాం. రేకుల ఇండ్లు కనిపిస్తే తొక్కి చంపుతా అని చెప్పి ఓటు అడిగినప్పుడు ముగాగ్రా బుజ్జి అంటారని రేడియం శ్రీను ఘాటుగా స్పందించారు.తమ కుటుంబం 1973 సంవత్సరం నుండి గోదావరిఖని హనుమాన్‌నగర్‌లోనే నివసిస్తోందని, అన్ని రకాల పన్నులు, హౌస్‌టాక్స్ సహా ప్రభుత్వ రుసుములు చెల్లిస్తున్నామని రేడియం శ్రీను తెలిపారు. అప్పుడు ఇది జనగామ గ్రామపంచాయతీ పరిధిలో ఉండేది. తరువాత నోటిఫైడ్ ఏరియాగా మారి రామగుండం మున్సిపల్‌గా మారింది. అప్పటినుండి మేము ప్రభుత్వానికి పన్నులు చెల్లిస్తున్నాం అని వివరించారు. గత ప్రభుత్వాల హయాంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ రాజశేఖరరెడ్డి ఇళ్లకు పట్టాలు ఇవ్వడానికి అసెంబ్లీలో బిల్లులు పాస్ చేసి, అప్పటి ముఖ్యమంత్రి రోశయ్య వాటిని అందజేశారని శ్రీను గుర్తుచేశారు.ఆ పట్టాలు ప్రభుత్వ రికార్డుల్లో ఉన్నాయి. ఇప్పుడు ఎలా కూల్చేస్తారు? ఏ ఆధారంతో మా ఇళు కూలగొడతారు?" అని ప్రశ్నించారు.ప్రజల ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే ఇప్పుడు అదే ప్రజలను వేధించడం విచారకరమని ఆయన పేర్కొన్నారు. మా ఇళ్లు కూల్చేస్తామని, క్వార్టర్లను తొలగిస్తామని, రేకుల ఇళ్లు కనిపిస్తే తొక్కి చంపుతామని ఓట్లు అడగడానికి వచ్చినప్పుడు ఎందుకు చెప్పలేదని ప్రశ్నించారు.ఇవే మాటలు ఓట్లు అడిగేటప్పుడు చెప్పి ఉంటే ఈ నటన నీ ఏడుపును ఎవరు నమ్మేవారు?కాదు కదా అని రేడియం శ్రీను ఆవేదన వ్యక్తం చేశారు.తమ కుటుంబం, స్థానిక ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని అన్నారు.మా హక్కులను రక్షించండి. మేము చట్టబద్ధంగా ఇక్కడ నివసిస్తున్నాం. ప్రజలతో చేసిన హామీలను ఎమ్మెల్యే మరువకూడదని రేడియం శ్రీను అన్నారు.

# 54 శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి జీవనం

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్ పార్క్ హయత్ హోటల్‌లో అగ్రి బిజినెస్ అవార్డుల కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రైతులు సుభిక్షంగా ఉంటేనే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ బలంగా నమ్ముతారని నొక్కిచెప్పారు. అందుకే అనేక పథకాలు రైతులకు మేలు చేసేలా రూపొందించారని తెలిపారు. ఈ ఏడాది చైనాను దాటేసి 149 మిలియన్ టన్నుల ధాన్యం ఉత్పత్తితో భారతదేశం ప్రపంచంలోనే తొలిస్థానంలో నిలిచిందని ఉద్ఘాటించారు. 2014 నుంచి 2015 మధ్యలో పాల ఉత్పత్తి 63 శాతం పెరిగిందని చెప్పు కొచ్చారు. ఇప్పటికీ ప్రపంచంలోనే అత్యంత ఎక్కువ పాలు ఉత్పత్తి చేసే దేశంగా మనం నిలిచామని పేర్కొన్నారు. ఆత్మ నిర్భర భారత్ దిశగా దూసుకెళ్లేందుకు వ్యవసాయ రంగం కీలక పాత్ర పోషిస్తోందని ఉద్ఘాటించారు. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో ప్రపంచలోనే తొలిస్థానంలో నిలిచామని వివరించారు. దేశంలో 26 మిలియన్ టన్నుల పప్పు ధాన్యాల ఉత్పత్తి జరుగుతోందని వెల్లడించారు. కరోనా సమయంలో ప్రపంచవ్యాప్తంగా సరఫరా విషయంలో ఎన్ని ఇబ్బందులు తలెత్తినా ఆహార ధాన్యాలు సరఫరా జరిగేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. వేరే దేశాలకు కూడా భారతదేశం నుంచి ఎగుమతి చేశామని వివరించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశంలోని 80 కోట్ల మందికి ఉచితంగా 5 కేజీల చొప్పున బియ్యం ఇస్తున్నామని తెలిపారు. పీఎం కిసాన్, పీఎం కృషి సించాయి యోజన వంటి అద్భుతమైన పథకాలను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు కిషన్‌రెడ్డి. 2019లో పీఎం సమ్మాన్ నిధి యోజన ప్రారంభించినప్పటి నుంచి 11.8 కోట్ల మంది రైతులకు 21 విడతల్లో రూ.4 లక్షల కోట్ల నగదు రైతుల ఖాతాల్లో జమ చేశామని స్పష్టం చేశారు. ఈ పథకం ద్వారా చిన్న, మధ్య తరహా రైతులకు భరోసా దక్కిందని నొక్కిచెప్పారు. దళారుల ప్రమేయం లేకుండా రైతులు లబ్ధి పొందుతున్నారని వివరించారు. 2014 నుంచి ఇప్పటివరకు వరి ధాన్యం కనీస మద్దతు ధర భారీగా పెంచామని వెల్లడించారు. జీఎస్టీ 2.0 ద్వారా రైతులకు ఉపయోగపడేలా ట్రాక్టర్లు, మెషీన్లపై భారీగా జీఎస్టీ తగ్గించామని ప్రకటించారు. జీఎస్టీ తగ్గించడంతో రైతులకు ఎంతో మేలు జరుగుతోందని చెప్పుకొచ్చారు.

# చేవెళ్ల బస్సు ప్రమాద ఘటన

మొదటిపేజీ తరువాయి

మరోవైపు చేవెళ్ల బస్సు ప్రమాదంపై పోలీసుల విచారణ కొనసాగుతోంది. ప్రమాదం జరిగిన స్థలాన్ని డీజీపీ శశిధర్ రెడ్డి, సీపీ అవినాష్ మహంతి, ఇతర పోలీస్ ఉన్నతాధికారులు పరిశీలించారు. ÷ూగా... నిన్న(సోమవారం) తెల్లవారుజామున తాండూరు నుంచి హైదరాబాద్‌కు బయలుదేరిన ఆర్టీసీ బస్సు చేవెళ్ల మండలం మిర్జాగూడ వద్ద ఘోర రోడ్డు ప్రమాదానికి గురైంది. బస్సును కంకర లోడ్‌తో వెళ్తున్న లారీ బలంగా ఢీకొట్టింది. దీంతో లారీలో ఉన్న కంకర మొత్తం బస్సులో కుప్పగా పడిపోయింది. ఈ ప్రమాదంలో 19 మంది అక్కడికక్కడే మృతి చెందారు. మరో 34 మంది గాయపడటంతో వారిని స్థానిక ప్రభుత్వాస్పత్రికి తరలించారు. టిప్పర్ అతివేగం కారణంగానే ప్రమాదం జరిగిందని పోలీసులు నిర్ధారించారు.

# డ్రగ్స్ వాడకం... వ్యాపారంలో డాక్టర్

మొదటిపేజీ తరువాయి

ఢిల్లీ, బెంగళూరు నుంచి డ్రగ్స్ తెప్పించి అమ్మకాలు సాగిస్తున్నారు. ముషీరాబాద్‌లో ఓ ఇంట్లో ఉంటూ డ్రగ్స్ అమ్మకాలు జరుపుతున్నాడు. పక్కా సమాచారంతో డాక్టర్ ఇంట్లో సోదాలు జరిపిన ఎక్సైజ్ ఎస్టీఎఫ్‌బీ బృందానికి భారీగా డ్రగ్స్ లభించింది. వైద్యుడి ఇంట్లో డ్రగ్స్‌ను చూసి ఎక్సైజ్ పోలీసులు ఆశ్చర్యం వ్యక్తం చేశారు. ఈజీగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ముగ్గురు స్నేహితులు కలసి డ్రగ్స్ దందా చేపట్టారు. హైదరాబాద్‌కు చెందిన ప్రమోద్, సందీప్, శరత్ అనే యువకులు.. బెంగుళూరు, ఢిల్లీ నుంచి డ్రగ్స్‌ను తీసుకొచ్చి.. డాక్టర్ జాన్‌పాల్ నివాసంలో పెట్టి అమ్మకాలు సాగిస్తున్నారు. ఇందుకు డాక్టర్ సహకరించాడు. డాక్టర్ స్వయంగా డ్రగ్స్ వాడటంతో పాటు వాటిని అమ్మకాలు జరుపుతున్నట్లు ఎస్టీఎఫ్ టీం గుర్తించింది. డ్రగ్స్ దందాపై సమాచారం అందిన వెంటనే ఎస్టీఎఫ్ బృందం డాక్టర్ జాన్ పాల్ ఇంట్లో సోదాలు నిర్వహించారని.... ఈ సోదాల్లో భారీగా డ్రగ్స్ పట్టుబడినట్లు ప్రదీప్ తెలిపారు. డాక్టర్ జాన్ పాల్ ఇంట్లో ఓజి కుష్, ఎండిఎంఎ, ఎల్ఎస్‌డి బాస్ట్స్, కొకైన్, గుమ్మస్, హాసిస్ ఆయిల్‌ను ఎక్సైజ్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడ్డ డ్రగ్స్ విలువ రూ. మూడు లక్షలు ఉంటుందని తెలిపారు. అయితే డ్రగ్స్ తెప్పిస్తున్న ప్రమోద్, సందీప్, శరతులు ప్రస్తుతం పరారీలో ఉండగా.. వీరిపై కూడా కేసు నమోదు అయ్యింది.

# సిఎం రేవంత్‌తో జర్మన్ కాన్సూల్ బృందం భేటీ

మొదటిపేజీ తరువాయి

తెలిపారు. హైదరాబాద్ లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని, ఇందుకు ప్రజాప్రభుత్వం పూర్తి మద్దతుగా నిలిచి అన్నిరకాల సహాయ సహకారాలు అందిస్తుందని సిఎం తెలిపారు. హైదరాబాద్ డ్యుయిష్ బోర్స్ కంపెనీ ఏర్పాటుతో వచ్చే రెండేళ్లలో ఐటీ రంగంలో వెయ్యి మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కలగనున్నట్లు సీఎం కు జర్మనీ బృందం వివరించింది. హైదరాబాద్ లో ఇన్నోవేషన్ హబ్ గా తయారు చేసేందుకు సహకరించాలని జర్మనీ బృందాన్ని సిఎం ఈ సందర్భంగా కోరారు. హైదరాబాద్ లో జర్మనీ టీచర్లను నియమించి తెలంగాణ విద్యార్థులకు జర్మనీ భాషను నేర్పించేందుకు సహకరించాలని జర్మనీ కాన్సుల్ జనరల్ ను ముఖ్యమంత్రి కోరారు. పెట్టుబడుల విషయంలో తెలంగాణ జర్మనీ భాగస్వామ్యాన్ని కోరుకుంటోందన్నారు. ఐటీ, ఫార్మా, ఆటోమొబైల్ రంగంలో జర్మనీ కంపెనీలు పెట్టుబడులు పెట్టాలని కోరారు. వీటితో పాటు వొకేషనల్ ఎడ్యుకేషన్, స్కిల్ వర్క్ విషయంలో శిక్షణ అందించేందుకు సహకరించాలని కోరారు.

# తెలంగాణలో క్రీడా ప్రోత్సాహక విధానాలు

మొదటిపేజీ తరువాయి

ప్రభుత్వం క్రీడల ప్రోత్సాహక విధానాన్ని అమలు చేస్తోంది. దాని ఫలితంగా హైదరాబాద్ మాత్రమే కాకుండా తెలంగాణలోని పలు జిల్లాల్లో కూడా భవిష్యత్తులో జాతీయ, అంతర్జాతీయ క్రీడా టోర్నమెంట్లు నిర్వహించే ప్రణాళిక ఉందని తెలిపారు. ÷ూష్ట్ర ప్రభుత్వ క్రీడల సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి మాట్లాడుతూ, హైదరాబాద్ బ్యాడ్మింటన్ క్రీడకు హబ్ లాంటిదే. దేశానికి అనేక బ్యాడ్మింటన్ ఛాంపియన్లను అందించిన ఘనత తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీకి దక్కిందని అన్నారు. స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేన రెడ్డి మాట్లాడుతూ, ఈ టోర్నమెంట్ విజయవంతంగా సాగేందుకు స్పోర్ట్స్ అథారిటీ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని, గత రెండేళ్లలో అనేక మెగా ఈవెంట్లను విజయవంతంగా నిర్వహించిన ఘనత సంస్థకు దక్కిందని తెలిపారు. పద్మభూషణ్ పుల్లెల గోపీచంద్ మాట్లాడుతూ, ఈ టోర్నమెంట్ నిర్వహణలో స్పోర్ట్స్ అథారిటీ అందిస్తున్న సహకారం ప్రశంసనీయమని అన్నారు. కార్యక్రమంలో స్పోర్ట్స్ అథారిటీ ఎండీ డా. సోని బాలాదేవి, డిప్యూటీ డైరెక్టర్లు చంద్రారెడ్డి, రవీందర్, డా. రవితేజ, అనిత, సుజాత, పద్మావతి, స్పెషల్ ఆఫీసర్ భాష పి ఆర్. ఓ కాలేరు సురేష్ స్టేడియం అడ్మినిస్ట్రేటర్ కన్నం మధు, బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ ప్రతినిధులు యువిఎస్ బాబు, వంశీధర్, లక్ష్మణ్, కె. శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి వరంగల్ జిల్లాలో మరోమారు వర్షం

మొదటిపేజీ తరువాయి

ప్రాంతాలు పూర్తిగా తేరుకోలేదు. మరోసారి వర్షాలు కురవడంతో లోతట్టుప్రాంత ప్రజల్లో ముంపు భయం నెలకొంది. వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, రంగారెడ్డి, మహబూబ్ నగర్, వనపర్తి, నాగర్ కర్నూల్, నారాయణపేట, గద్వాల్, మేడ్చల్ - మల్కాజిగిరి, యాదాద్రి - భోంగీర్ వంటి పశ్చిమ, మధ్య, దక్షిణ తెలంగాణలో అక్కడక్కడా ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు పడుతాయని తెలంగాణ వెదర్ మ్యాన్ అంచనా వేశారు. రాజన్న సిరిసిల్ల, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, మహబూబాబాద్, హన్మకొండ, వరంగల్, జనగాం జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో మోస్తరు వర్షాలు పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో మేయర్ గుండు సుధారాణి, స్థానిక కార్పొరేటర్, సంబంధిత అధికారులతో కలిసి జీడబ్ల్యూఎంసీ పరిధిలోని 11వ డివిజన్ పోతన నగర్‌లో క్షేత్ర స్థాయి పర్యటన నిర్వహించారు. నాళాల భౌతిక స్థితి పరిశీలించి, వరద నీరు నిల్వ ఉండకుండా తక్షణ చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ఇబ్బందులు లేకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాల సూచించారు. ఇదిలావుంటే హైదరాబాద్‌లో మధ్యాహ్నం ఒక్కసారిగా వాతావరణం మారిపోయింది. పలుచోట్ల జల్లులు కురిసాయి. రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కుస్తాయనివాతావరణ శాఖ తెలిపింది. ఉమ్మడి హైదరాబాద్, రంగారెడ్డి, మహబూబ్‌నగర్, మెదక్, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని వెల్లడించింది. ఇప్పటికే ఉమ్మడి వరంగల్, నల్లగొండతోపాటు పలు జిల్లాల్లో భారీ వాన కురుస్తున్నది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉదయం భారీ వర్షం పడింది. సుమారు అరగంటపాటు ఈదురు గాలులతో కూడిన వాన కుండపోతగా కురిసింది.

# మరోమారు స్వల్పంగా తగ్గిన బంగారం ధరలు

మొదటిపేజీ తరువాయి

కిలో వెండి రూ.1,51,000గా ఉంది . హైదరాబాద్, విజయవాడల్లో ప్రస్తుతం 24 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ.1,22,460గా ఉంది. 22 క్యారెట్ ఆర్నమెంటల్ బంగారం ధర రూ.1,12,250గా ఉంది. రెండు నగరాల్లో వెండి రేట్ కిలోకు రూ.1,65,000 వద్ద కొనసాగుతోంది. మదపర్లు ప్రాఫిట్ బుకింగ్‌కు దిగడం, ఫెడ్ వడ్డీ రేట్ల కోతపై నానాటికీ సన్నగిల్లుతున్న ఆశలు, మళ్లీ పుంజుకున్న డాలర్ వెరసి బంగారం ధరలను తగ్గిస్తున్నాయని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు.




## ఉపాధి అవకాశాలను యువత వినియోగించుకోవాలి

### - జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్

### -జాబ్ మేళాకు విశేష స్పందన

పెద్దపల్లిటౌన్.నవంబర్ -04(ఆకాంక్ష) : ప్రైవేట్ రంగంలో ప్రభుత్వం కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను నిరుద్యోగ యువతీ, యువకులు వినియోగించు కోవాలని జిల్లా ఉపాధి అధికారి ఎం.రాజశేఖర్ తెలిపారు.మంగళవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా ఉపాధి కార్యాలయంలో మెడ్ ప్లస్ కంపెనీ నిర్వహించిన జాబ్ మేళా కార్యక్రమానికి విశేష స్పందన వచ్చినట్లు జిల్లా ఉపాధి అధికారి తెలిపారు.వివిధ ప్రాంతాల అభ్యర్థులు ధృవ పత్రాలతో పాల్గొన్నారని, కంపెనీ ప్రతినిధులు ఎంపిక విధానం , ఉద్యోగం గురించి వివరించి ఇంటర్వ్యూలు నిర్వహించారని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు కాకుండా ప్రైవేట్ రంగంలో ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని ఉపాధి కల్పన అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మెడ్ ప్లస్ కంపెనీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా సాయిబాబా ఆలయంలో హారతి కార్యక్రమం



మంథని.నవంబర్ 04(ఆకాంక్ష) : మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట వీధిలో గల శ్రీ షిరిడి సాయి బాబా ఆలయంలో ఈ నెల 5వ తేదీ బుధవారం ఉదయం 6 గంటలకు 'మన ఇంటి హారతి' పేరుతో విశేష ఆధ్యాత్మిక కార్యక్రమం నిర్వహించనున్నారు. లోక కళ్యాణార్థం ఈ హారతిని సమూహంగా నిర్వహించనున్నట్లు ఆలయ అర్చకులు రామడుగు శ్రీనివాస్ తెలిపారు.ఉదయం 6 గంటలనుండి 6.30 గంటల వరకు సాయిబాబా సామూహిక హారతి నిర్వహించనున్నారని ఆయన వివరించారు. ఈ సందర్భంగా భక్తులు తమ తమ ఇళ్ల నుండి మంగళహారతి దీపం, పూలు, అగరొత్తులు, కర్పూరం, కొబ్బరికాయ, పండ్లు, విడిపూలు తీసుకుని రావాలని సూచించారు. హారతి అనంతరం ఎక్కడికి వెళ్ళకుండా నేరుగా తమ ఇంటికే తిరిగి వెళ్లి బాబా నామస్మరణలో పాల్గొనాలని ఆయన కోరారు.కార్తీక పౌర్ణమి రోజున ఆలయాల్లో దీపాలు వెలిగించడం మన సనాతన సంప్రదాయంలో భాగమని, భక్తి భావంతో పాల్గొనేవారిపై సాయిబాబా సంపూర్ణ కృప కటాక్షం లభిస్తుందని అర్చకులు రామడుగు శ్రీనివాస్ తెలిపారు. ఈ ఆధ్యాత్మిక వేడుకలో పట్టణ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని బాబా ఆశీస్సులు పొందాలని ఆయన ఆకాంక్షించారు.

## సుందిళ్ల గ్రామంలో యూత్ కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నికలు

రామగిరి. నవంబర్ 04(ఆకాంక్ష) : రామగిరి మండలంలోని సుందిళ్ల గ్రామంలో యూత్ కాంగ్రెస్ నూతన గ్రామ కమిటీ ఎన్నికలు ఘనంగా జరిగాయి. తెలంగాణ రాష్ట్ర ఐటీ, వాణిజ్యం & ఎలక్ట్రానిక్ కమ్యూనికేషన్ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి దుద్దిళ్ల శ్రీనుబాబు మార్గదర్శకత్వంలో, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జక్కిడి శివచరణ్ రెడ్డి, మంథని డివిజన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చీమల సందీప్ సూచనల మేరకు ఈ ఎన్నికలు నిర్వహించారు.ఈ కార్యక్రమాన్ని రామగిరి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ కమిటీలో అధ్యక్షుడిగా ఈగ ప్రశాంత్, ఉపాధ్యక్షుడిగా జనగామ భరత్, ప్రధాన కార్యదర్శిగా గర్రెపల్లి శివమణి, కార్యదర్శిగా జనగామ బాను ప్రకాష్, కోశాధికారిగా బేతి సాయి వర్ధన్, అధికార ప్రతినిధిగా ఎర్రెడ్డి ప్రసాద్, ప్రచార కమిటీ కన్వీనర్గా చీమల రాజేష్‌లను ఎన్నుకున్నారు.కార్యవర్గ సభ్యులుగా సిరిపురం భరత్, బేతి రాము, బేతి లక్ష్మణ్, పాపని రాజు, పిట్టల బారత్, గడ్డం సాయి వర్షిత్, సమ్మెట రాకేష్, చొప్పరి రాకేష్, జనగామ వినాయక్, నరెడ్ల శ్రవణ్‌లను ఎంపిక చేశారు.ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మోత్కూరి అవినాష్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం కోసం ప్రతి యువకుడు చురుకుగా పాల్గొని కృషి చేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి సైనికుడిలా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సుందిళ్ల గ్రామ కాంగ్రెస్ శాఖ అధ్యక్షుడు జనగామ కృష్ణస్వామి, దాసరి పృథ్వి, గర్రెపల్లి ప్రవీణ్ గౌడ్, హరీశ్ రెడ్డి, మాజీ సర్పంచ్ మార్క స్వామి గౌడ్, కొరకొప్పుల సత్యం గౌడ్, మాటూరి లక్ష్మణ్ తదితర నాయకులు, యువజన కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.గ్రామంలో ఉత్సాహభరిత వాతావరణంలో జరిగిన ఈ ఎన్నికల్లో కొత్త కమిటీ సభ్యులను కార్యకర్తలు పూలదండలతో అభినందించారు.

## సింగరేణి మెడికల్ బోర్డు వెంటనే నిర్వహించాలి

### - టిబిజికేఎస్ అధ్యక్షుడు మిర్యాల రాజిరెడ్డి




గోదావరిఖని, నవంబర్ 4(ఆకాంక్ష) : జూబ్లీహిల్స్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ గెలుపు ఖాయమని, నియోజకవర్గ ప్రజలు బీఆర్ఎస్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించి కాంగ్రెస్ పార్టీ పతనానికి మొదటి అడుగు వేయాలని కోరుతూ తెలంగాణ భవన్‌లో మంగళవారం నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం (%దీ+ఖు%) అధ్యక్షులు మిర్యాల రాజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "సింగరేణి కార్మికుల సంక్షేమానికి కృషి చేసిన కే.చంద్రశేఖరరావు సింగరేణి కుటుంబాల్లో వెలుగు నింపిన దేవుడు. ఆయన పాలనలోనే సింగరేణిలో కారుణ్య నియామకాల ద్వారా 19 వేల ఉద్యోగాలు లభించాయి. కాని ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత పరిస్థితి పూర్తిగా మారిపోయింది. వారసత్వ నియామకాలపై గతంలో సంతకాలు పెట్టి ముగింపు పలికిన జాతీయ సంఘాలు మళ్లీ అదే బాటలో నడుస్తూ, మెడికల్ బోర్డు నిర్వహణను ఆలస్యం చేస్తూ కార్మికులను అయోమయానికి గురి చేస్తున్నాయని తీవ్రంగా విమర్శించారు.ఇప్పటికైనా సింగరేణి కార్మికుల కోసం వెంటనే మెడికల్ బోర్డు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. కే.సి.ఆర్ పాలనలో సింగరేణి కార్మికులు కంటికి రెప్పలుగా కాపాడబడ్డారని గుర్తుచేసి, ప్రస్తుతం సింగరేణిలో ఉద్యోగ భద్రతనే కోల్పోయే పరిస్థితి ఏర్పడింది. నూతనంగా అమలు చేస్తున్న 150 మాస్టర్ విధానాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని స్పష్టం చేశారు. అలాగే సింగరేణి అభివృద్ధి కోసం నూతన బొగ్గు గనులను ప్రారంభించి సంస్థను మరింత ముందుకు తీసుకెళ్లాలని మిర్యాల రాజిరెడ్డి కోరారు. కార్మికుల హక్కులు, భద్రతపై ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో మందమర్రి ఏరియా వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ బడికెల సంపత్‌కుమార్, నాయకులు సారంగపాణి, ప్రతాప్, కాసిపేట్-2 నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయండి


### - సిపిఐ మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి....



పెద్దపల్లిటౌన్. నవంబర్ 04(ఆకాంక్ష) : సిపిఐ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ మాజీ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే చాడా వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం రోజున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ పెద్దపల్లి జిల్లా కౌన్సిల్ సమావేశం కామ్రేడ్ కే కనకరాజు అధ్యక్షతన స్థానిక భాస్కరరావు భవన్లో నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే కామ్రేడ్ చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ కలవేన శంకర్ హాజరై మాట్లాడుతూ... పేద ప్రజల కోసం స్వాతంత్ర సాధన కోసం పోరాడిన భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) అని,ఈ సంవత్సరం డిసెంబర్ 26న శత వసంతాలు నిండుతున్న సందర్భంగా ఖమ్మంలో ఐదు లక్షల మందితో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేయబోతున్నామని వారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా రాష్ట్ర పార్టీ శతాబ్ద ఉత్సవాల జీపు జాత ఆదిలాబాద్ జోడేఘాట్ నుండి ప్రారంభమై రాష్ట్రమంతా నిర్వహిస్తామని అందులో భాగంగా నవంబర్ 16 తేదీన గోదావరిఖని, పెద్దపల్లి మరియు సుల్తానాబాద్ ప్రాంతాలకు వస్తుందని అధిక సంఖ్యలో కమ్యూనిస్టు పార్టీ కార్యకర్తలు, పార్టీ ప్రజాసంఘాల నాయకులు, పార్టీ సానుభూతిపరులు, కార్మికులు హాజరై ఈ జాతాను విజయవంతం చేయాలని, ఉత్సవాల సందర్భంగా ఒక వాతావరణాన్ని తయారు చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. భారతదేశంలో కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్లకు ఊడిగం చేస్తున్న మండిపడ్డారు. ప్రభుత్వ రంగ సంస్థల్లో నిధులను అదానీ , అంబానీలకు ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ల జేబు సంస్థలుగా మారుస్తున్న కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందని వారన్నారు. బీహార్ ఎన్నికలు దేశ రాజకీయ ఒక చిత్రాన్ని మారుస్తాయని అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో కరీంనగర్, పెద్దపల్లి సిపిఐ జిల్లా కార్యదర్శులు తాండ్ర సదానందం, పంజాల శ్రీనివాస్, రాష్ట్ర సమితి సభ్యులు గౌతమ్ గోవర్ధన్, గోష్కమోహన్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కడారి సునీల్ , తాళ్లపల్లి మల్లయ్య, మద్దె ఎల్లయ్య, మార్కపురి సూర్య, తాళ్లపల్లి లక్ష్మణ్, జిల్లా కౌన్సిల్ సభ్యులు వై వి రావు, మాటేటి శంకర్, రామచందర్ ,జిగురు రవీందర్ , ఆరేపల్లి మానస్ కుమార్, బాలసాని లెనిన్, రేణికుంట్ల ప్రీతం, కల్లెపల్లి నవీన్,చంద్రశేఖర్ , రంగు శ్రీనివాస్, తొడుపునూరి రమేష్ కుమార్ పాల్గొన్నారు.

## ఓదెల మండలంలో సమగ్ర శిక్షా పోటీలు

### - పోత్కపల్లి విద్యార్థుల విజయం



ఓదెల, నవంబర్ 4 (ఆకాంక్ష ): సమగ్ర శిక్ష, టీ-సాట్ మరియు జిహెచ్ఎం అసోసియేషన్ ఆధ్వర్యంలో ఓదెల మండల పరిధిలో నిర్వహించిన మండల స్థాయి విద్యా పోటీల్లో పోత్కపల్లి పీఎం శ్రీ జడ్పిహెచ్ఎస్ విద్యార్థులు ఘనవిజయం సాధించారు. మంగళవారం ఓదెల జడ్పిహెచ్ఎస్ ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి మండల విద్యాధికారి రమేష్ అధ్యక్షత వహించారు.ఈ పోటీల్లో వివిధ అంశాల్లో పోత్కపల్లి విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించి విజేతలుగా నిలిచారు. క్విజ్ పోటీలో శ్రీచరణ్, వైష్ణవి, అలా రోషన్, లాస్య బృందం మొదటి స్థానం సాధించి జిల్లా స్థాయి పోటీలకు అర్హత సాధించింది. ఉపన్యాస పోటీలో శ్రీనిత్య ప్రతిభ కనబరిచి మొదటి స్థానం దక్కించుకుని జిల్లా స్థాయిలో చోటు సంపాదించింది. వ్యాస రచన విభాగంలో జుబియా షుజాద్ రెండవ స్థానం సాధించి తన ప్రతిభను చాటుకుంది.విజేత విద్యార్థులను ఎంఈఓ రమేష్, ఓదెల కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు పద్మ ప్రత్యేకంగా అభినందించి అభినందన పత్రాలు అందజేశారు. విద్యార్థుల భవిష్యత్తు ఇంకా మెరుగుపడాలంటూ వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అమృత కిషోర్, లక్ష్మీనారాయణ, కుమార్, శ్రీనివాస్, వెంకట్ రెడ్డి, సీఆర్పీ ఓంకార్ తదితరులు పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.పోటీల నిర్వహణలో భాగంగా సమగ్ర శిక్షా, టీ-సాట్ బృందాలు సమన్వయం వహించగా, స్థానిక ఉపాధ్యాయులు సక్రమ ఏర్పాట్లు చేశారు. విద్యార్థుల ప్రతిభ మండలానికి గర్వకారణమైందని ఎంఈఓ రమేష్ పేర్కొన్నారు.



## మౌలిక వసతుల కల్పన పనులు వేగంగా పూర్తి చేయాలి

### - డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, నవంబర్-04(ఆకాంక్ష) : డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద చేపట్టిన మౌలిక వసతుల కల్పన పనులు వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ పై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే. అరుణ శ్రీ, ట్రైని డిప్యూటీ కలెక్టర్ కలెక్టర్ వనజ తో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, మంథని , సుల్తానాబాద్, గోదావరిఖని, ఓదెల, ధర్మారం, శ్రీరాంపూర్ లోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద త్రాగు నీటి సరఫరా, విద్యుత్ , పారిశుధ్య పనులు డిసెంబర్ 15 నాటికి పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రామగుండం నగరంలోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద సివరేజి, సెప్టిక్ ట్యాంక్, త్రాగునీటి సరఫరా, విద్యుత్ సరఫరా మొదలగు మౌలిక వసతుల కల్పన పనులు డిసెంబర్ చివరి నాటికి పూర్తి చేయాలని అన్నారు. 5 ఇంక్లైన్ కాలనీ లో అసంపూర్ణంగా వివిధ దశల్లో వున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను లబ్దిదారులు నిర్మించుకునేలా అలాట్ చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ సమావేశంలో పిడి హౌసింగ్ రాజేశ్వర్ రావు, ఆర్ అండ్ బి ఇ ఇ బావ్ సింగ్ ,రెవిన్యూ డివిజనల్ అధికారి గంగయ్య సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## 3 రోజుల పాటు సిసిఐ కేంద్రాలకు పత్తి తీసుకొని రావద్దు

### - పత్తి కొనుగోలు పై సమీక్ష నిర్వహించిన జిల్లా కలెక్టర్

పెద్దపల్లి, నవంబర్-04(ఆకాంక్ష) : రాబోయే 3 రోజుల పాటు జిల్లాలోని మార్కెట్ యార్డులు, సీసీ కేంద్రాలకు పత్తి తీసుకొని రావద్దని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రైతాంగానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో పత్తి కొనుగోలు పై సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర పత్తి జిన్నింగ్ మిల్లు అసోసియేషన్ వారు ఇచ్చిన పిలుపు మేరకు రాష్ట్రంలోని అన్ని జిన్నింగ్ మిల్స్, సిసిఐ, ప్రైవేటు కొనుగోలు నిలిపి వేస్తున్నామని అసోసియేషన్ వారు తెలిపారని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు రైతులు మార్కెట్ కు గాని లేదా జిన్నింగ్ మిల్ వద్దకు పత్తి తీసుకొని రావద్దని అన్నారు. సీసీఐ విధించిన నిబంధనలో ఎల్ 1, ఎల్ 2, ఎల్ 3 విధానం , పక్క జిల్లాల రైతులను అనుమతి అనుమతించడం, పత్తి రైతు ఎకరానికి 7 క్వింటాలు అమ్ముకునే వీలు కల్పించడం విషయంలో సీసీఐ వారు కఠినంగా ఉన్నందున వెంటనే ఈ విషయంలో వెసులుబాటు కల్పించేంత వరకు పత్తి కొనుగోలు నిలిపేస్తున్నామని జిన్నింగ్ మిల్లు అసోసియేషన్ వారు ప్రకటించడం జరిగిందని అన్నారు. ఈ అంశాలను రైతులు గమనించి రాబోయే మూడు రోజుల వరకు పత్తిని మార్కెట్ యార్డ్ , తీసుకు రాకూడదని, తదుపరి కొనుగోలు తేదీలను మరల ప్రకటించడం జరుగుతుందని అన్నారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్ రెడ్డి కాటన్ మార్కెట్ కమిటీ కార్యదర్శులు, పోలీస్ శాఖ రవాణా శాఖ ఫైర్ శాఖ అగ్నిమాపక శాఖ సీసీఐ అధికారులు మరియు జిన్నింగ్ మిల్లు ఓనర్లు పాల్గొన్నారు.

## కలెక్టర్:అధికారులు క్షేత్రస్థాయిలోనే ఉండాలి

జనగామ టౌన్, నవంబర్ 04 :వర్షాల నేపథ్యంలో అధికారులు క్షేత్రస్థాయిలో ఉండి పనులు పర్యవేక్షించాలని కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ మంగళవారం టెలికాన్ఫరెన్స్ ద్వారా ఆదేశించారు.కొనుగోలు పూర్తయిన ధాన్యాన్ని వెంటనే ట్యాగ్ చేసిన మిల్లులకు తరలించాలని చెప్పారు.మిల్లులకు చేరిన లోడును తడవకముందే వెంటనే దింపుకోవాలని సూచించారు.రెవెన్యూ,పోలీస్ మార్కెటింగ్ అధికారులతో ఆయన మాట్లాడారు

# గోదావరిలో గల్లంతైన యువకుడి మృతదేహం లభ్యం



మంథని,నవంబర్ 04 (ఆకాంక్ష) : మంథని పట్టణంలో విషాదం నెలకొంది. గోదావరిలో స్నానం చేసేందుకు వెళ్లి గల్లంతైన యువకుడి మృతదేహం మంగళవారం లభ్యమైంది. సోమవారం ఉదయం మంథని గోదావరిలో స్నానం చేస్తున్న సమయంలో ప్రమాదవశాత్తూ మునిగిపోయిన రావికంటి సాయి (30) మృతదేహం మంగళవారం ఉదయం అన్నారం బ్యారేజీ సమీపంలో తేలియాడుతూ కనిపించింది. వివరాల్లోకి వెళ్తే సాయి సోమవారం ఉదయం స్నానం చేయడానికి గోదావరి వద్దకు వెళ్లాడు. నీటి ప్రవాహం ఎక్కువగా ఉండడంతో కాలు జారి నీటిలో మునిగిపోయాడు. సహచరులు కేకలు వేయగా సమీపంలోని వారు, స్థానిక మత్స్యకారులు వెంటనే సహాయ చర్యలు ప్రారంభించినా ఫలితం దక్కలేదు. సమాచారం అందుకున్న మంథని పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని సాయంత్రం వరకు గాలింపు చర్యలు కొనసాగించారు. అయితే రాత్రి వరకు శరీరం కనబడకపోవడంతో ఆపరేషన్‌ను నిలిపివేశారు. మంగళవారం ఉదయం అన్నారం బ్యారేజీ సమీపంలో గుర్తు తెలియని మృతదేహం తేలియాడుతున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ కావడంతో సాయి బంధువులు అక్కడికి చేరుకున్నారు. వారు మృతదేహాన్ని పరిశీలించి రావికంటి సాయి అని ధృవీకరించారు. ఈ ఘటనతో కుటుంబంలో మౌనం నెలకొంది. తల్లిదండ్రులు, బంధువులు కన్నీటి పర్యంతమయ్యారు. సమాచారం అందుకున్న మంథని పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు మంథని సీఐ తెలిపారు.

# వైద్యశాఖలో కీటకజనిత వ్యాధుల నియంత్రణపై సమీక్షా సమావేశం

## ఆరోగ్య కార్యకర్తలు జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలి – డాక్టర్ వాణిశ్రీ




పెద్దపల్లిటౌన్, నవంబర్ 4(ఆకాంక్ష) : జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయంలో మంగళవారం కీటకజనిత వ్యాధుల నియంత్రణ కార్యక్రమంపై నెలవారీ సమీక్షా సమావేశం జరిగింది. పురుష ఆరోగ్య కార్యకర్తలు, ల్యాబ్ టెక్నీషియన్‌లతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వాణిశ్రీ అధ్యక్షతన ఈ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో జ్వరాలతో బాధపడుతున్న వ్యక్తులను గుర్తించి, రక్త నమూనాలను తప్పనిసరిగా సేకరించాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. అనుమానితులపై మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధుల రాపిడ్ టెస్టులు చేయడం ద్వారా ప్రారంభ దశలోనే వ్యాధి నియంత్రణ సాధ్యమవుతుందని సూచించారు. డ్రై డే %-% ఫ్రై డే" కార్యక్రమాలను సమగ్రంగా అమలు చేయాలని, దోమల ఉత్పత్తి కేంద్రాలను గుర్తించి వాటిని నిర్మూలించే చర్యలు చేపట్టాలని డాక్టర్ వాణిశ్రీ పిలుపునిచ్చారు. ప్రజల్లో శుభ్రతపై అవగాహన కల్పిస్తూ, ఇంటి ఆవరణల్లో నిల్వ నీటిని తొలగించేలా చైతన్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ల్యాబ్ టెక్నీషియన్‌లకు సూచనలు చేస్తూ, ఆరోగ్య కేంద్రాలకు వచ్చే నమూనాలను తగిన జాగ్రత్తలతో సేకరించి, సమయానుకూలంగా టీ హబ్ డయాగ్నొస్టిక్ సెంటర్, పెద్దపల్లికి పంపించాలని ఆమె తెలిపారు. అలాగే ల్యాబ్ పరికరాలు సక్రమంగా పనిచేస్తున్నాయో లేదో నిరంతరం తనిఖీ చేయాలని, అవసరమైన రీయాజెంట్లు అందుబాటులో ఉండేలా ముందుగానే ఇండెంట్లు పెట్టాలని సూచించారు. జిల్లా వ్యాప్తంగా కీటకజనిత వ్యాధులపై నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని, ఆరోగ్య సిబ్బంది సమయపాలనతో క్షేత్రస్థాయిలో ప్రజా సేవలను అందించాలని ఆమె ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ బి. శ్రీరాములు, సి.ఎచ్.ఓ. ఉమా మహేశ్వర్, వివిధ మండలాల వైద్య అధికారులు మరియు ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లపై సిపిఎం ఆగ్రహం

## – ప్రభుత్వమే పనులు పూర్తి చేయాలని డిమాండ్... కల్లెపల్లి అశోక్

పెద్దపల్లి నవంబర్ 4(ఆకాంక్ష): పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని రాంపల్లి వద్ద నిర్మాణంలో ఉన్న డబుల్ బెడ్‌రూం ఇళ్లను సిపిఎం పార్టీ నేతలు సందర్శించారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కల్లెపల్లి అశోక్ మాట్లాడుతూ...ఇళ్ల నిర్మాణ పనులను పూర్తి చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అని తీవ్రస్థాయిలో విమర్శించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండేళ్లు గడుస్తున్నా, గత ప్రభుత్వం ప్రారంభించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను ఇప్పటి వరకు పూర్తి చేయలేకపోయిందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. అనేక లబ్ధిదారులు తమ సొంత ఖర్చులతోనే ఇంటి పనులు పూర్తి చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని చెప్పారు. ఒక లబ్ధిదారుడు ఇంట్లోకి చేరాలంటే కనీసం లక్ష నుండి రెండున్నర లక్షల వరకు ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇది ప్రభుత్వ విఫలతకు నిదర్శనం అని అశోక్ విమర్శించారు. రోడ్డు, నీరు, డ్రైనేజ్ వంటి ప్రాథమిక సదుపాయాలు కూడా పూర్తికాలేదని ఆయన పేర్కొన్నారు. ఇళ్లు అందకముందే స్లాబ్ పగుళ్లు, ఫ్లోర్ పగుళ్లు వస్తున్నాయని ఇంతటి పరిస్థితిలో అధికారులు మాత్రం ఈ నెల 30వ తేదీ లోపు ఇంటి లబ్ధిదారులు ఇంట్లోకి వెళ్లాలని ఆదేశాలు జారీ చేస్తున్నారు. లేని పక్షంలో ఇల్లు రద్దు చేస్తామని హెచ్చరిస్తున్నారు. ఇది దారుణం అని కల్లెపల్లి అశోక్ విమర్శించారు. ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకుని మిగిలిన పనులను పూర్తి చేయించి లబ్ధిదారులకు అందజేయాలని, ఇప్పటికే తమ సొంత డబ్బులతో పనులు చేయించుకున్న వారికి పరిహారం చెల్లించాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేసింది. ప్రభుత్వం స్పందించకపోతే, లబ్ధిదారులను ఒకచోట చేర్చి పెద్ద ఎత్తున ఉద్యమాలు, పోరాటాలు చేపడతాం అని అశోక్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపెల్లి రవీందర్, కుమ్మరి నవీన్, అది కృష్ణ, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి జిల్లా జొన్నలమల్యాలలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం




ఓదెల.నవంబర్ 4(ఆకాంక్ష): పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ మండలంలోని జొన్నలమల్యాల గ్రామంలో ఉచిత మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఆలయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీగా వ్యవహరిస్తున్న పరికిపండ్ల నరహరి ఐఏఎస్ పర్యవేక్షణలో, శంకర విజన్ సెంటర్ హైదరాబాదు సంస్థ సహకారంతో ఈ నెల 7వ తేదీ శుక్రవారం రోజున ఈ శిబిరం జరగనుంది. ఈ మేరకు పరికిపండ్ల సత్యనారాయణ సంస్మరణ శంకర విజన్ ఐ హాస్పిటల్ బసంత్ నగర్ ఇన్‌చార్జ్ పరికిపండ్ల రాము మీడియాకు వివరాలు తెలియజేశారు. నరహరి ఐఏఎస్ మార్గదర్శకత్వంలో గ్రామ ప్రజల ఆరోగ్య రక్షణ లక్ష్యంగా ఈ వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను ఆయన స్వయంగా జొన్నలమల్యాలలో విడుదల చేశారు. రెండు మండలాల సరిహద్దు ప్రాంతమైన మల్యాల గ్రామంలో నిర్వహించబడుతున్న ఈ శిబిరం వల్ల చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఎంతో మేలు కలుగుతుందని పరికిపండ్ల రాము తెలిపారు. ఈ కార్యక్రమంలో కంటి సమస్యలతో బాధపడుతున్నవారికి అత్యాధునిక పరికరాల సాయంతో ఉచిత పరీక్షలు నిర్వహిస్తామని, అవసరమైన మందులను కూడా ఉచితంగా అందజేస్తామని వెల్లడించారు. అదనంగా, ఆపరేషన్ అవసరం ఉన్న రోగులను గుర్తించి, హైదరాబాదులోని శంకర విజన్ సెంటర్‌లో సుమారు రూ.42,000 విలువైన కటరాక్ట్ ఆపరేషన్లు పూర్తిగా ఉచితంగా చేయనున్నామని చెప్పారు. ఈ పరీక్షల అనంతరం ఎంపికైన రోగులను నవంబర్ 10వ తేదీన మల్యాల గ్రామం నుంచే ప్రత్యేక బస్సుల్లో హైదరాబాదుకు తరలించే ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. రెండు మండలాలకు చెందిన చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ అరుదైన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పరికిపండ్ల రాము కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఫౌండేషన్ కాల్వ శ్రీరాంపూర్ మండల ఇన్‌చార్జ్ కల్లెపల్లి సాగర్, ఓదెల మండల ఇన్‌చార్జ్ ఉప్పుల శ్రీనివాస్, పుప్పాల దేవేందర్, ఆంజనేయులు, సదయ్య, కొమురయ్య, రవి, శ్రీనివాస్, రామ్ చందర్, హెూలీ మహమ్మద్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# సీఐ వేధింపులు భరించలేక మహిళా కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం



భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. ఎక్సైజ్ శాఖలో పని చేస్తున్న మహిళా కానిస్టేబుల్ అఖిలపై అధికారిణి సీఐ జయశ్రీ వేధింపులు తట్టుకోలేక ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన ఘటన కొత్తగూడెం పట్టణంలో వెలుగుచూసింది. వివరాల్లోకి వెళ్తే... కొత్తగూడెం ఎక్సైజ్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ అఖిలపై సీఐ జయశ్రీ కొంతకాలంగా మానసిక వేధింపులకు పాల్పడుతున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. సీఐ తనను సహచర సిబ్బందిలో వేరుచేసి అంటరానివారిగా వ్యవహరించడం, తాను ఎవరికైనా మాట్లాడినా వారిని బెదిరించడం వంటి చర్యలకు దిగిందని అఖిల ఆరోపించింది. నిరంతర వేధింపులతో మానసిక ఆవేదనకు గురైన ఆమె గత శుక్రవారం తన నివాసంలో టాబ్లెట్లు మింగి ప్రాణాలపై ప్రయత్నం చేసింది. గమనించిన కుటుంబ సభ్యులు ఆమెను స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స అందించారు. చికిత్స అనంతరం అఖిల తన కుటుంబ సభ్యుల సమక్షంలో మాట్లాడుతూ సీఐ జయశ్రీ వేధింపుల గురించి మీడియాకు వివరించింది. ఈ సంఘటనతో ఎక్సైజ్ శాఖలో కలకలం రేగింది. అధికారుల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేసిన బాధితురాలి కుటుంబ సభ్యులు, బంధువులు కొత్తగూడెం ఎక్సైజ్ కార్యాలయం ఎదుట ధర్నాకు దిగారు. "అఖిలకు న్యాయం చేయాలి", "సీఐ జయశ్రీపై చర్యలు తీసుకోవాలి" అంటూ నినాదాలు చేశారు. ధర్నా కారణంగా కొంతసేపు కార్యాలయ కార్యకలాపాలు స్థంభించాయి. సమాచారం అందుకున్న పోలీసు అధికారులు అక్కడకు చేరుకొని ఆందోళనకారులను సాంత్వన పరచి, విచారణ జరుపుతామని హామీ ఇచ్చారు. ఇక ఈ ఘటనపై ఎక్సైజ్ ఉన్నతాధికారులు నివేదిక కోరగా, సీఐ జయశ్రీపై అంతర్గత విచారణకు ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం. బాధితురాలి ఆరోగ్యం ప్రస్తుతం స్థిరంగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ సంఘటనతో ఎక్సైజ్ శాఖలో మహిళా సిబ్బందిలో ఆందోళన వ్యాపించింది. "ఉద్యోగం కోసం కష్టపడి చేరితే వేధింపులు ఎదుర్కోవాలా?" అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కొత్తగూడెం పట్టణంలో ప్రస్తుతం ఈ ఘటనపై తీవ్ర చర్చ జరుగుతోంది.

# ఈ ఊరు సర్వనాశనాన్ని కోరుకోవడం కోసమే వచ్చావా...?

## – 1టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, అంతర్గం ఎస్సై రెజైన్ ఇచ్చి మక్కాన్ సింగ్ సైన్యంలో చేరండి, – రామగుండం బీఆర్ఎస్ పార్టీ నాయకులు కౌశికరి ధ్వజం




గోదావరిఖని. నవంబర్ 04(ఆకాంక్ష) : రామగుండం ఈ ఊరు సర్వనాశనాన్ని కోరుకోవడం కోసమే వచ్చావా... ప్రజాస్వామ్య పద్ధతిలో బలహీన పరిస్థితుల్లో ఓటేసి గెలిపించిన ప్రజలను రోడ్డు పాలు చేస్తూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని రామగుండం బీఆర్ఎస్ పార్టీ కౌశిక హరి తీవ్రస్థాయిలో ఎమ్మెల్యే తీరుపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా సోమవారం హనుమాన్ నగర్ లో రేడియం శ్రీనుపై జరిగిన దౌర్జన్యానికి సంబంధించి శ్రీ నన్ను కలిసి అడిగి పరామర్శించారు. అనంతరం కౌశిక హరి మీడియాతో మాట్లాడుతూ.... 1టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి చేసిన దౌర్జన్యాన్ని కఠినంగా ఖండిస్తున్నామని అన్నారు. మీరు ఎవరో ఆజ్ఞలకు ఇలా చేయడం సరైనది కాదని తెలిపారు. రామగుండంలో ప్రజాస్వామ్యం లేదు. అధికారులుగా వ్యవహరించే వారు లేరు. కేవలం ఒక గూటి శక్తులదే నిర్ణయాలు అనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎవరికైతే పోలీస్ అధికారులు 1టౌన్ సీఐ ఇంద్రసేనారెడ్డి, అంతర్గం ఎస్సై కావచ్చు, రెజైన్ ఇచ్చి మక్కాన్ సింగ్ సైన్యంలో చేరండి, లేకపోతే మక్కాన్ సింగ్ సేవా సమితిలో అయిన చేరండి, లేకపోతే కాంగ్రెస్ పార్టీలో చేరి కార్పొరేటర్‌గా లేదా ఎమ్మెల్యేగా పోటీ చేయండి, మాకు వ్యతిరేకత, అభ్యంతరం కానీ లేదు. ప్రజా కోర్టులో మీరు చేసే పని ప్రజా కోపం విచ్ఛిన్నంగా వినిపించింది. గోదావరిఖని చౌరస్తా నుంచి న్యూ అశోక్ థియేటర్ వరకు రూట్ మ్యాప్, రోడ్డు వెడల్పు గురించి సరైన ప్రణాళిక లేకుండా మార్పులు చేయడం ట్రాఫిక్ సమస్యలను, భద్రతా అంశాలను భవిష్యత్తులో తీవ్రంగా ప్రభావితం చేస్తాయని తెలిసిన ఎందుకు సమస్య పరిష్కారానికి దారి చూపడం లేదని కౌశిక హరి ప్రశ్నించారు. గ్రేటర్ పరిధిలో ఉన్న అభివృద్ధి నమూనాను రామగుండంలో తక్షణమే వర్తింప చేయాలనుకోవడం సాధ్యం కాదని తెలిసిన సరైన ప్రణాళిక లేకుండా చేయడం సాధ్యం కాదని తెలిసిన ప్రజలను ఇబ్బందులకు గురి చేయడం సరైన పద్ధతి కాదన్నారు. సింగరేణి మున్సిపాలిటీ పరిధిలో ఎవరు, ఎటువంటి కూల్చివేతలు, పునర్నిర్మాణాలు జరుపుతున్నారో స్పష్టత లేదని సాధారణ ప్రజలు, సామాజిక కార్యకర్తలు ఆరోపిస్తున్నారు. పొద్దెతే ఒకరు వస్తాడు, సాయంత్రం మరొకరు వస్తాడు. బ్లాక్ మెయిల్, ఒత్తిడి ద్వారా ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని బాధితులు వాపోతున్నారని అన్నారు. గోదావరిఖని చౌరస్తా నుంచి న్యూ అశోక థియేటర్ వైపు రోడ్డు వెడల్పు ఎంత వరకు ఉండాలో ప్రణాళిక చేసుకొని రూట్ మ్యాప్ సరిదిద్దుకోవాలి. గ్రేటర్‌లో ఉన్నట్టు ప్రతిదీ ఇక్కడా సాధ్యం కాదు. దీనివల్ల భవిష్యత్తులో ఇబ్బందులు ఎదురవుతాయని ఆయన విమర్శించారు. ఏ అధికారితో సంప్రదింపులు లేకుండా సింగరేణి మున్సిపాలిటీ కూలగొట్టడాలు చేస్తున్నారు. అసలు కూల్చే అధికారం వీరికి ఎక్కడిది? వీటన్నిటికీ పట్టాలు ఉన్నాయి. ఉదయం ఒకరు వస్తారు బ్లాక్‌మెయిల్ చేస్తారు, సాయంత్రం మరొకరు బాయ్‌తో మాట్లాడమంటారు. కాలవాలని అంటారు. ఇది ఎక్కడి వ్యవస్థ?" అని ప్రశ్నించారు. ఎమ్మెల్యే మక్కాన్ సింగ్‌కు దమ్ము లేదు. పోలీసు, రెవెన్యూ, మున్సిపాలిటీ అధికారులను వాడుకొని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. ఓసీపీ-5, బూడిద, ఎస్సిఆర్ రోడ్డు, మట్టి మీద డబ్బులు సంపాదిస్తున్నారని ఆరోపించారు. అలాగే ప్రభుత్వ సంస్థల్లో అవినీతి, ఉద్యోగాల అమ్మకాలపై ఘాటుగా స్పందించారు. ఎన్టీపీసీ, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉద్యోగాలు ఎవరి ఆధ్వర్యంలో అమ్ముకుంటున్నారు..? నువ్వు వచ్చిన తర్వాత కొత్త ఉద్యోగాలు ఏమైనా వచ్చాయా..? ఎంత మంది యువకులకు ఉద్యోగాలు వచ్చాయి. 30 ఏళ్లుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్న నీ సొంత నాయకులకు కూడా ఉపాధి చూపించలేకపోయావు అని ఎమ్మెల్యే తీరుపై కౌశికహరి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక్కడ అధికారులు ప్రజల సమస్యల పట్ల నిర్లక్ష్యం చూపిస్తున్నారని చట్టబద్ధత లేకుండా కూల్చివేతలు జరుగుతున్నాయని. భవిష్యత్తు తరాలకు ప్రమాదం ఏర్పడుతోందని ఆయన ఆవేదన తెలిపారు. ఇకనైనా అధికారులు ప్రజలతో సంప్రదింపులు జరిపి నిర్ణయాలు తీసుకోవాలని. లేని పక్షంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజలతో కలిసి ఉద్యమానికి దిగుతుందని హెచ్చరిక జారీ చేశారు.

# మూడు రోజుల పాటు పత్తి కొనుగోలు నిలిపివేత

## - రైతులకు జిల్లా కలెక్టర్ కోయ హర్ష విజ్ఞప్తి



పెద్దపల్లి, నవంబర్ 4 (ఆకాంక్ష ) : జిల్లాలో పత్తి కొనుగోళ్ల తాత్కాలికంగా నిలిచిపోయాయి. రాబోయే మూడు రోజుల పాటు రైతులు పత్తిని మార్కెట్ యార్డులు, సీసీఐ కొనుగోలు కేంద్రాలకు తీసుకురావద్దని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ హర్ష విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర పత్తి జిన్నింగ్ మిల్స్ అసోసియేషన్ పిలుపు మేరకు ప్రస్తుతం కొనుగోళ్లు నిలిపివేయబడినట్లు తెలిపారు.సీసీఐ (కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా) ఆధ్వర్యంలో కొనసాగుతున్న కొనుగోళ్లలో కొన్ని సాంకేతిక, విధాన పరమైన సమస్యలు తలెత్తినందున వాటి పరిష్కారం కోసం ప్రభుత్వం, సంస్థల స్థాయిలో చర్చలు జరుగుతున్నాయని కలెక్టర్ వెల్లడించారు. సీసీఐ నిబంధనల్లో కొంత సడలింపు అవసరమని, దానిపై నిర్ణయం తీసుకునే వరకు పత్తి కొనుగోలు తాత్కాలికంగా నిలిపివేయడం తప్పనిసరైందని పేర్కొన్నారు.రైతులు ఈ మూడు రోజులలో పత్తిని కొనుగోలు కేంద్రాలకు రవాణా చేయకుండా ఉండాలని సూచించారు. వర్షాకాలంలో పత్తి తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, శుభ్రమైన పొలాల్లో లేదా గోడౌన్లలో పత్తిని సురక్షితంగా నిల్వ చేయాలని సూచించారు.సమస్య పరిష్కారం అనంతరం తిరిగి కొనుగోళ్లు పునఃప్రారంభమయ్యే తేదీలను అధికారికంగా ప్రకటిస్తామని కలెక్టర్ కోయ హర్ష తెలిపారు. రైతులు అప్రమత్తంగా ఉండి ప్రభుత్వ అధికారిక ప్రకటన వరకు వేచి చూడాలని సూచించారు.రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తగిన చర్యలు తీసుకుంటుందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.

# నా పై మత్తు ప్రయోగం జరిగింది.!

## - చింతపల్లి పోలీసులకు పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటి "మాచన" ఫిర్యాదు...



హైదరాబాద్ నవంబర్ 4 (ఆకాంక్ష ) : గుర్తు తెలియని వ్యక్తులు కొందరు తనపై స్వల్ప కాలిక మత్తు ప్రయోగం చేసినట్టు అనుమానం గా ఉందని పేర్కొంటూ.. పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్మెంట్ డిటీ మాచన రఘునందన్ మంగళవారం నాడు చింతపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు.వివరాల్లోకి వెళ్తే..రఘునందన్ సోమవారం నాడు చింతపల్లి సాయిబాబ ఆలయం దర్శనం చేసుకున్నారు.తదనంతరం గుడి సమీపం లో ఉన్న ఓ హొటల్ లో అల్పాహారం కోసం ఆగారు.రఘునందన్ అక్కడ కూర్చున్న సమయం లో..గుర్తు తెలియని కొందరు వ్యక్తులు ఆయన్ని సమీపించి "మీరు పౌర సరఫరాల శాఖ డి టి కదా సార్.!" మేం ఇక్కడ లోకల్, మీరు తనిఖీలు బాగా చేస్తున్నారు. అంతే గాక టుబాకో కంట్రోల్ లో హీరో అవార్డు కూడా మీకు వచ్చింది కదా సార్..అంటూ టీ అఫర్ చేశారని.టీ తాగాక తల తిరుగుతున్నట్టు, ఏదో మత్తు లో ఉన్న భావన కలిగిందని,ఏదో దురుద్దేశంతో నే..సదరు గుర్తు తెలియని వ్యక్తులు తనకు మత్తు కలిగేలా..వారు తనకు ఇచ్చిన టి లో ఏదో కలిపి ఇచ్చినట్టు అనుమానం ఉందని.. రఘునందన్ చింతపల్లి పోలీసులకు ఇచ్చిన లిఖిత పూర్వక ఫిర్యాదు లో పేర్కొనారు.ఈ మేరకు చింతపల్లి ఎస్ ఐ ని కలసి ఫిర్యాదు ను సమర్పించారు.ఓ ఇరవై నిమిషాల పాటు తను ఏమ్ మాట్లాడానో..తెలియని పరిస్థితి లో ఉన్నట్టు, కాసేపాగి తేరుకున్నాక చింతపల్లి నుంచి నల్గొండ వెళ్లానని ఎస్ ఐ కి జరిగిన సంగతి వివరించారు. చింతపల్లి లో కొందరు వ్యక్తులు రేషన్ బియ్యం అక్రమ దందా చేసే వాళ్లు తనను టార్గెట్ గా చేసుకుని ఉండవచ్చు అని ,ఈ నేపథ్యం లో నే.. జరిగిన మత్తు ప్రయోగం పై అనుమానం ఉందని రఘునందన్ ఎస్ ఐ కి వివరించారు. ఎక్స్(ట్విట్టర్) లో సైతం నల్గొండ పోలీసులకు సదరు ఫిర్యాదు ను సమర్పించారు.

# విద్యార్థినులతో కాళ్లు నొక్కించుకున్న టీచర్.. సస్పెండ్



శ్రీకాకుళం నవంబర్ 4 (ఆకాంక్ష) : పిల్లలకు చదువులు చెప్పి బుద్ధిమంతులుగా మార్చాల్సిన ఓ టీచర్ దుర్మార్గంగా వ్యవహరించింది. టీచర్ హాయిగా కుర్చీలో కూర్చొని ఫోన్ మాట్లాడుతూ.. ఇద్దరు విద్యార్థినులతో కాళ్లు నొక్కించుకుంది. శ్రీకాకుళం జిల్లా మెళియాపుట్టి మండలం బందపల్లి గిరిజన ఆశ్రమ పాఠశాలలో ఆలస్యంగా వెలుగు చూసింది. దీనికి సంబంధించిన వీడియో తాజాగా బయటకు రావడంతో సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది.విద్యార్థినులతో కాళ్లు పట్టించుకున్న వీడియో వైరల్ కావడంతో ఉపాధ్యాయురాలిపై విద్యార్థుల తల్లిదండ్రులు, సామాజికవర్గాలు తీవ్రంగా మండిపడుతున్నాయి. ఎంతో గౌరవప్రదమైన, బాధ్యతాయుతమైన వృత్తిలో ఉండి.. విద్యార్థులను ఇలా బానిసలుగా చూస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఈ విషయం ఉన్నతాధికారుల దృష్టికి వెళ్లింది. ఈ క్రమంలో విచారణ జరిపిన ఉన్నతాధికారులు టీచర్ సుజాతను సస్పెండ్ చేశారు. ఈ మేరకు సీతంపేట ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్ మంగళవారం ఆదేశాలు జారీ చేశారు.

# కాలేజీలు ముసివేస్తే కుడా ప్రభుత్వానికి పట్టింపు లేదా!.

## - బి.సి.లు చదువుతుంటే ఓర్వలేక పోతున్నారు
## - కాంట్రాక్టర్లకు ఇవ్వడానికి బడ్జెటు ఉంటాది చదువుకునే పిల్లలకు ఇవ్వడానికి ఉండదా?
## - ముఖ్యమంత్రికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య లేఖ



హైదరాబాద్ నవంబర్ 4 (ఆకాంక్ష ) :బి.సి.లు చదువుతుంటే ఓర్వలేక పోతున్నారు కాంట్రాక్టర్లకు ఇవ్వడానికి బడ్జెటు ఉంటాది చదువుకునే పిల్లలకు ఇవ్వడానికి ఉండదా?అంటూ ముఖ్యమంత్రికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య లేఖ రాసారు.స్కాలర్ షిప్ లు, ఫీజుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రంలోని 6 వేల కాలేజీలలో వివిధ కోర్సులు చదివే 14 లక్షల మంది విద్యార్థుల ఫీజుల బకాయిలు చెల్లించకపోవడంతో రెండు రోజులుగా కాలేజీలు మూసివేస్తే ప్రభుత్వానికి పట్టింపులేదని కృష్ణయ్య ముఖ్యమంత్రిని ప్రశ్నించారు. వెంటనే చెల్లించకపోతే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య హెచ్చరించారు. గతంలో రోశయ్య ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఇలాగే చేస్తే పెద్ద ఎత్తున ఉద్యమాలు చేయడంతో దిగివచ్చిన మొత్తం డబ్బులు విడుదల చేశారు ఇప్పుడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం కూడా అదే మొండి వైఖరి అవలంబిస్తుంది. అధికారంలోకి వచ్చి 24 నెలలు గడుస్తున్న చెల్లించకుండా విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతుందన్నారు. గత సంవత్సరం 16 సార్లు ధర్నాలు, ర్యాలీలు, కలెక్టరేట్ల ముట్టడి కార్యక్రమాలు చేశాం. అయినా ప్రభుత్వం స్పందించకపోవడం దుర్మార్గం. గత సంవత్సరం కాలేజి యాజమాన్యాలు నాలుగు రోజులు బంద్ జరిపారు. ఇప్పుడు కూడా నిరవధికంగా బంద్ చేస్తున్నారు. ఇంత జరుగుతున్న ప్రభుత్వం దిగిరావడం లేదు.ఇక కాలేజీ యాజమాన్యాలు కష్టాలు కూడా చెప్పతరం కాదు అద్దె భవనాల అద్దె కట్టడం లేదు. కాలేజీ లెక్చరర్ల జీతాలు నెలల తరబడి ఇవ్వక ఇబ్బందులు పడుతున్నారు లెక్చరర్లు, జీతాలు రాక కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారు.పీజుల బకాయిలు చెల్లించాలని నిన్నటి నుంచి రాష్ట్రంలో 6వేల కాలేజీలు నిరవధికంగా మూసివేసి సమ్మె జరుగుతుంటే ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదా అని ప్రశ్నించారు. బీసీలు ఉన్నత చదువు కొని అభివృద్ధి చెందుతుంటే ఓర్వలేక పోతున్నారు. ప్రతి దశలో ముఖ్యమంత్రులు మారినప్పుడల్లా ఆటంకాలు సృష్టిస్తున్నారని విమర్శించారు. మూసి సుందరికరణ కు లక్షా 50 వేల కోట్లు కేటాయిస్తామని సీఎం ప్రకటించారు. ఫోర్త్ సిటీ కోసం లక్షల కోట్లు కేటాయిస్తామని సీఎం ప్రకటనలు జారీ చేశారు. ఫీజులు చెల్లించడానికి డబ్బులు లేవనడం విద్యాను నిర్లక్ష్యం చేయడమే కాదాయని విమర్శించారు. బిసిలు బలహీనవర్గాలు చదువు కోరదానే కుట్ర దాగి ఉంది. బీసీలు పేదవర్గాలు చదువు కుంటున్నారని అభివృద్ధి చెందరాదనే అసూయ ద్వేషం ఉంది. ఓర్వలేని తనమనే దుర్భుద్ధి దాగి ఉంది. ఫీజులు బడ్జెట్ ఇవ్వకపోతే రాష్ట్రంలో యుద్ధమే జరుగుతుందని హెచ్చరించారు.

# విద్యార్థులకు ఓటు హక్కు లేదు అని చిన్న చూపు తగదు


## - తెలంగాణా ప్రభుత్వం తక్షణమే సగమేనా ఫీజుల బకాయిలు చెల్లించాలి - తెలుగు రాష్ట్రాల యువత అధ్యక్షులు సభ్యులు కాలపురెడ్డి సాయిబాబా



హైదరాబాద్, నవంబర్ 4 (ఆకాంక్ష) :రేపటి బావి భారత పౌరులయిన విద్యార్థులకు ఓటు హక్కు లేదు అని చిన్న చూపు తగదని తెలుగు రాష్ట్రాల యువత అధ్యక్షులు, దక్షిణ మద్య రైల్వే సభ్యులు కాలపురెడ్డి సాయిబాబా అన్నారు.విద్యానగర్ లోని బిసి భవన్ లో మీడియా సమావేశం లో మాట్లాడుతూ ప్రభుత్వం తక్షణమే సగమేనా ఫీజుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేసారు. ప్రేవేట్ కాలేజి యాజమాన్యం నేటి నుండి చేస్తున్న బంద్ ను విద్యార్థుల పరీక్షలను మరియు భవిష్యత్ ను దృష్టిలో పెట్టుకొని విరమించుకోవాలని కాలేజి యాజమాన్యానికి విజ్ఞప్తి చేసారు.మొన్న అందరి బిల్లు చెల్లించమని డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క చెప్పారు. కాంట్రాక్టులకు వేరే వేరే వారుకి చెల్లిస్తారు కాను విద్యార్థుల బిల్లులు చేల్లిన్చారా? ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.ఈ ఫీజ బకాయిలు చెల్లించకపోవడంతో విద్యార్థులు అష్ట కష్టాల పాలవుతున్నారు. ఈ ఫీజులు కట్టాలని కాలేజీ విద్యార్థులపై యాజమాన్యాలు ఒత్తిడి తెస్తున్నారు కోర్సు పూర్తయిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు సర్టిఫికెట్లు లేక ఉద్యోగాలు వచ్చినవారికి అప్పులు చేసి ఫీజులు కట్టి సర్టిఫికెట్లు తీసుకుంటున్నారు. సర్టిఫికెట్లు తెసుకోలేక కొందరు ఉద్యోగాలు కోల్పోతున్నారు. పీజీ కోర్సులలో సీట్లు పొందిన వారికి సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. ఉద్యోగాలు పొందిన వారు ఇతర దేశాలలో ఉద్యోగాలు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు ఇవ్వడం లేదు. దీనితో ఉద్యోగ అవకాశాలు కోల్పోతున్నారు. విదేశాలకు చదువుకోవడానికి సీట్లు వచ్చిన వారికి కూడా సర్టిఫికెట్లు లేక వెళ్లలేకపోతున్నారు.ఇక కాలేజీ యాజమాన్యాలు కష్టాలు కూడా చెప్పతరం కాదు అద్దె భవనాల అద్దె కట్టడం లేదు. కాలేజీ లెక్చరర్ల జీతాలు నెలల తరబడి ఇవ్వక ఇబ్బందులు పడుతున్నారు లెక్చరర్లు, జీతాలురాక కుటుంబాలు పోషించుకోలేక ఇబ్బంది పడుతున్నారన్నారు.

# వివాదాల సీఐపై చర్యలు ఎప్పుడు

## - ప్రతిసారి వివాదాల్లో చిక్కుకోవడం అయినకు అలవాటేనా
## - సీఐపై చర్యలకు రాజకీయ ఒత్తిడే కారణమా



గోదావరిఖని. నవంబర్ 04(ఆకాంక్ష) : ఆయన ఓ పోలీస్ అధికారి... ఎక్కడ పని చేసిన ఆ పోలీస్ స్టేషన్ వివాదాస్పదమే... వీధి నిర్వహణలో ఎన్నో సార్లు ఉన్నతధికారులతో చివాట్లు. అయిన మారని తీరు. అదే వ్యవహార శైలీ.. ఓ వైపు పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులతో పాటు ప్రజలతో సత్సంబంధాలను కొనసాగిస్తూ వారితో మర్యాద పూర్వకంగా నడుచుకోవాలని ఎన్నో సార్లు ఉన్నతధికారులు చెప్పుతున్న ఇవేమి సదురు అధికారి పట్టించుకోవడం పక్కన పెడితే కనీసం ఉన్నతధికారుల మాటలకు విలువ కూడా లేకుండా చేస్తున్నారనే ప్రచారం సొంత శాఖలోనే జరగడం విమర్శలకు దారి తీస్తుంది. గతంలో ఎటువంటి రాజకీయ పలుకుబడి లేకపోవడంతో ఆయన పని చేసిన కరీంనగర్, మానకొండూర్, సుల్తానాబాద్,తో పాటు మరికొన్ని పోలీస్ స్టేషన్ లో వచ్చిన ఆరోపణలపై ఉన్నతధికారులు చర్యలు తీసుకున్నారు. ఏకంగా ఒక్క ఉన్నతధికారి అయితే నేను ఇక్కడ విధులు నిర్వహించిన అన్ని రోజులు ఈ కమిషనరేట్ పరిధిలో ఎక్కడ కూడా పని చెయ్యద్దు అంటూ ఆగ్రహం వ్యక్తం చేసినట్లు సొంత శాఖలోనే జోరుగా ప్రచారం ఉంది. సదురు అధికారిది ఇంకో విచిత్రం ఏమిటంటే ఎక్కడ కూడా పూర్తిగా విధులు నిర్వహించలేదనే ఒక్క అపవాదు కూడా ఉంది. ఏ పోలీస్ స్టేషన్ కు వెళ్లిన వివాదాస్పదమే... పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదుదారులతో ప్రజలతో వివాదాలే... ఈయన తీరుతో ఎంతో మంది అధికారులకు సైతం ఇబ్బందులు తప్పడం లేదు.. సదురు అధికారి వ్యవహార శైలీ వల్ల పోలీస్ శాఖకు చెడ్డ పేరు వస్తుంది అనే ఆరోపణలు ఉన్నాయి. అయితే ఇంత జరుగుతున్న ఈయన మీద చర్యలు తీసుకోక పోవడం వెనుక రాజకీయ ఒత్తిడి ఉందనే విమర్శలు వినిపిస్తున్నాయి. దీంతో సదురు అధికారి వ్యవహార శైలీ కొంతమంది ఉన్నతాధికారులకు తలనొప్పిగా మారిందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీనికి తోడు ఆయన దగ్గర ఉన్న కొంత మంది కింది స్థాయి సిబ్బంది ఆగడాలు ఇది మీరు పోతున్నాయనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ మధ్యకాలంలో ఐడి పార్టీ పేరుతో చేలామణి అవుతున్న ఓ వ్యక్తి అయితే సదరు అధికారికి అన్ని తానే అయి నడిపిస్తున్నట్లు జోరుగా చర్చ సాగుతుంది.ఇంతకీ ఏ పోలీస్ స్టేషన్... ఎవరా అధికారి.. పూర్తి కథనం... "ఆకాంక్ష" న్యూస్ లో

# సీఐ వేధింపులు..

## - మహిళ కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం

భద్రాద్రి కొత్తగూడెం (ఆకాంక్ష న్యూస్): సీఐ వేధింపులు.. మహిళ కానిస్టేబుల్ ఆత్మహత్యాయత్నం తెలంగాణ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం పట్టణంలో ఎక్సైజ్ కానిస్టేబుల్ అఖిల సీఐ జయశ్రీ వేధింపులు తట్టుకోలేక శుక్రవారం ఇంట్లో టాబ్లెట్లు మింగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆసుపత్రికి తరలించగా చికిత్స అనంతరం కుటుంబీకులతో సీఐ తనను అంటరానివారిగా చూస్తున్నారని, తనతో మాట్లాడిన లేదా తాను ఎవరితోనైనా మాట్లాడిన బెదిరిస్తున్నారని ఆరోపించారు. దీంతో సోమవారం ఎక్సైజ్ ఆఫీస్ వద్ద ఆమె కుటుంబీకులు ధర్న చేపట్టారు..



# ధాన్యం అరబెట్టే డ్రై మిషన్ ప్రారంభించిన జడ్పి సీఈఓ

వరంగల్ /వర్ధన్నపేట /నవంబర్ 04(ఆకాంక్ష న్యూస్): వర్ధన్నపేట మండలంలోని ఇల్లంద వ్యవసాయ మార్కెట్ లో వరి ధాన్యాన్ని సులువుగా అరబెట్టేందుకు మార్కెట్ యార్డులో డ్రై మిషన్ ను ప్రారంభించిన వరంగల్ జడ్పి సీఈఓ.రాంరెడ్డి, సీఈఓ మాట్లాడుతూ రైతులకు పంట చేతికి వచ్చిన తర్వాత తడిగా ఉన్న వరి ధాన్యాలను అమ్ముకోవడంలో వరి తేమగా ఉండడం వలన అనేక రకాలుగా ఇబ్బందులు పడుతున్న రైతులకు ప్రభుత్వం ఆరబెట్టడం కోసం డ్రై మిషన్ అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉంది అన్నారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ ఛైర్మన్ నరుకుడు వెంకటయ్య,ఏ.పి.ఎం రమణాచారి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దు సత్యం,పోశాల వెంకన్న,బండి శ్రీనివాస్,ఉప్పునూతల దేవేందర్,కొనుగోలు కేంద్రం నిర్వహుకులు,రైతులు పాల్గొన్నారు.

# నవోదయ సీటు సాధించిన మోరె నవతేజ్ రెడ్డి



భూపాలపల్లి జిల్లా / జయశంకర్/ మొగుళ్ళ పల్లి , నవంబర్ 4 (ఆకాంక్ష న్యూస్): మండలంలోని పర్లపెల్లి ఎస్వి విద్యాలయంలో చదువుతున్న మోరె నవతేజ్ రెడ్డి ఎనిమిదో తరగతిలో నవోదయ సీటు సాధించినట్లు పాఠశాల కరస్పాండెంట్ మోరె రవీందర్ రెడ్డి డైరెక్టర్ గుండారపు రాజు తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాట్లాడుతూ ఈ సంవత్సరం గురుకుల విద్యాలయాలలో 38 మంది విద్యార్థులకు గాను 38 మందికి అదేవిధంగా ఈ సంవత్సరం నవోదయలో వడిజ.మనస్విని ఏడవ తరగతిలో 8వ తరగతిలో గొర్రె నాగ తన్వితకు నవోదయ సీటు సాధించడం పాఠశాల2002 స్థాపించినప్పటి నుండి ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే గురుకులాలో నవోదయలో అత్యధిక సీట్లు సాధించిన ఏకైక విద్యాసంస్థ అని పాఠశాలలో చదివినటువంటి అనేక మంది విద్యార్థులు ఉన్నత ఉద్యోగాలు సాధించడం గర్వకారణం అని అన్నారు. పాఠశాల అభివృద్ధి కోసం పాటుపడుతున్నటువంటి పోషక మహాశయులు శ్రేయోభిలాషులకు మిత్రులకు మరియు పాఠశాల ఉపాధ్యాయులు మాదరవేణి అశోక్ మామునూరు రమేష్ నాగలక్ష్మి శ్రీలత ప్రవళిక ప్రణీత సంధ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.

# మహేశ్వరంలో నీటమునిగిన ఇళ్లను పరిశీలించిన సీఐ వెంకటేశ్వరులు

## - మహేశ్వరంలో నీటమునిగిన ఇళ్లను పరిశీలిస్తున్న సీఐ వెంకటేశ్వరులు బృందం





రంగారెడ్డి జిల్లా,మహేశ్వరం నియోజకవర్గం ,నవంబర్ 04 (ఆకాంక్ష న్యూస్): మహేశ్వరం గ్రామంలో మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు మహేశ్వరంలోని పలు కాలనీలు నీటమునిగాయి.ఇళ్లలోకి వరదనీరు చేరడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ నేపథ్యంలో స్థానిక పోలీసు శాఖ నేతృత్వంలో సహాయక చర్యలు చేపట్టారు.సీఐ వెంకటేశ్వరులు,ఎస్సైలు ప్రసాద్,రాఘువేందర్ రావు, ధనుంజయ్ తదితరులు చేరుకుని,బాధితుల ఇళ్లలో పర్యటించారు.నీటిమునిగిన ప్రాంతాల్లో ప్రజల పరిస్థితిని తెలుసుకొని,నిర్మాణ నష్టం,అత్యవసర అవసరాలపై సమీక్ష నిర్వహించారు.ధైర్యంగా ఉండండి,ఎలాంటి ఆందోళన చెందొద్దు.అత్యవసర పరిస్థితుల్లో 100కి కాల్ చేయండి అని సీఐ వెంకటేశ్వరులు ప్రజలకు సూచించారు.బాధిత కుటుంబాలకు తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు సూచనలు అందజేశారు.పోలీస్,స్థానిక ప్రభుత్వం కలిసి ఆర్థిక,సాంకేతిక సహాయం అందించేందుకు సమన్వయం వహించాలని తెలిపారు.భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు.స్థానికులు మాట్లాడుతూ,పోలీసుల వేగవంతమైన స్పందన తమకు ధైర్యాన్నిచ్చిందని అభిప్రాయపడ్డారు.

# మహేశ్వరంలో నీటమునిగిన ఇళ్లను పరిశీలించిన - సీఐ వెంకటేశ్వరులు, ఎస్సైలు

**- నీటమునిగిన ఇళ్లను పరిశీలించి సహాయక చర్యలపై దృష్టి**
**- ధైర్యంగా ఉండండి ,ఎలాంటి ఆందోళన చెందోద్దు - సీఐ**
**- అత్యవసర పరిస్థితుల్లో 112 కి కాల్ చేయండి - సీఐ**

రంగారెడ్డి జిల్లా/మహేశ్వరం , నవంబర్ 4 (ఆకాంక్ష న్యూస్): మహేశ్వరంలో మంగళవారం సాయంత్రం కురిసిన భారీ వర్షాలకు ఇళ్లలోకి వరదనీరు చేరడంతో, స్థానిక పోలీసు శాఖ నేతృత్వంలో సహాయక చర్యలు చేపట్టింది. మహేశ్వర సీఐ వెంకటేశ్వరులు, ఎస్సైలు ప్రసాద్, రాఘువేందర్ రావు, ధనుంజయ్ తదితర అధికారులు ఈ అకాల వర్షాలకు వరద నీరు చేరిన బాధితుల ఇళ్లల్లో పర్యటించి, నీటమునిగిన ఇళ్ల నిర్మాణ నష్టం, నివాసితుల పరిస్థితులను సమీక్షించారు. ఈ పరిశీలనలో భాగంగా బాధిత కుటుంబాలకు తక్షణ సహాయ చర్యలు తీసుకోవాలని, సంబంధిత అధికారులకు సమస్యల పై సూచనలు అందజేశారు. పోలీసులు, స్థానిక ప్రభుత్వం




కలిసి సమన్వయం వహించి ఆర్థిక, సాంకేతిక సహాయం అందించేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ దర్యాప్తు కార్యాచరణవరద బాధితుల సంక్షోభ నివారణలో కీలకమని స్థానికులు అభిప్రాయపడ్డారు. ప్రభుత్వం ద్వారా త్వరిత సహాయక చర్యలు అందించటం కోసం సమగ్ర నివేదిక తయారుచేయమని అనంతరం ప్రజలకు వరద బాధితుల సహాయక చర్యలపై అవగాహన పెంచేందుకు ఇంటర్వెన్షన్ మోడల్ రూపొందిస్తామని అధికారులు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో భవిష్య నిర్మాణ పనులు మరింత సురక్షితంగా ఉండే విధంగా పునఃప్రణాళిక చేపట్టేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మహిళా రక్షణ పై అవగాహన కార్యక్రమం






ములుగు జిల్లా/ ఏటూరునాగారం , నవంబర్ 4 (ఆకాంక్ష న్యూస్): స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏటూరు నాగారంలో మహిళ రక్షణ కార్యక్రమాలపై ( ఇవిటిజింగ్, అత్యాచారాలు, సైబర్ క్రైమ్, యాంటీ ర్యాగింగ్ ) వంటి సమస్యలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ డాక్టర్ బి. రేణుక ప్రారంభించి మాట్లాడుతూ మహిళలు వివిధ సమస్యల పట్ల అప్రమత్తతతో ఉండాలని, అలాగే సైబర్ సమస్యల పట్ల జాగ్రత్తగా వ్యవహరించాలని విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. అనంతరం షీ టీం ఏటూరు నాగారం సబ్ డివిజన్ ఇంచార్జ్ సమూలాల్ మాట్లాడుతూ విద్యార్థులకు ఇవ్టీజింగ్ సంబంధించి వివిధ విషయాల పై అవగాహన కల్పించారు. అనంతరం షీ టీం స్పెషల్ వింగ్ రిసోర్స్ పర్సన్స్ మిరాజ్ మరియు స్వాతి గారు మాట్లాడుతూ మహిళలకు పి సేఫ్ ఆప్ గురించి మరియు వారికి ఏమైనా సమస్యలు ఎదురైతే 1930, 181,100 వంటి టోల్ ఫ్రీ నెంబర్లకు ఫోన్లు చేసి రక్షణ పొందవచ్చని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు వెంకటయ్య, జ్యోతి, ఫాతిమా తదితరులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# సహచర ఫోటోగ్రాఫర్ కు చేయూతగా ఆర్థిక సహాయం

జనగామ జిల్లా/ పాలకుర్తి నవంబర్, 4 (ఆకాంక్ష న్యూస్): పాలకుర్తి మండల కేంద్రంలో ఫోటోస్టూడియో నిర్వహిస్తున్న ఫోటోగ్రాఫర్ చిలుముల్ల బాబు ఇటీవల అనారోగ్య రిత్యా ఆపరేషన్ చేసుకోగా, మంగళవారం పాలకుర్తిలో అతని ఇంటి వద్ద సహచర ఫోటోగ్రాఫర్లు కలిసి పరామర్శించారు. తమ సహచర ఫోటోగ్రాఫర్ చేయూతగా ఉండేందుకు తమవంతుగా అతనికి రూ. 10వేల ఆర్థిక సహాయంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి మండల ఫోటోగ్రాఫర్స్ యూనియన్ అధ్యక్షుడు రాపోలు రాంబాబు, కార్యదర్శి గజ్జి రాజు, జిల్లా ఆర్గనైజర్ రాపోలు లక్ష్మణ్, సీనియర్ ఫోటోగ్రాఫర్ పట్టురి శ్రీనివాస్, ఫోటోగ్రాఫర్లు బొమ్మగాని ప్రదీప్ కుమార్, వర్ధమాన్ శ్రీనివాస్, మార్గం సతీష్, కొత్తూరి మధు, గుగ్గిల్ల సురేష్, తదితరులు పాల్గొన్నారు..




# జల్ పల్లిలో మట్టి కుప్పలతో రోడ్డు బంద్ - ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు

రంగారెడ్డి జిల్లా/ మహేశ్వరం, నవంబర్ 04, (ఆకాంక్ష న్యూస్): జల్ పల్లి మున్సిపాలిటీ పరిధిలోని శ్రీ రామ కాలనీ నుండి మధుబన్ వరకు వెళ్లే ప్రధాన రోడ్డుపై ఇరువైపులా మట్టి కుప్పలు పోశారు.దీంతో రహదారి సంకుచితమై ట్రాఫిక్‌కు తీవ్ర అంతరాయం కలుగుతోంది.రోజువారీ ప్రయాణికులు,వాహనదారులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ముఖ్యంగా స్కూల్ బస్సులు,అంబులెన్స్ వాహనాలు సైతం రాకపోకలలో అంతరాయం ఎదుర్కొంటున్నాయి.ఈ సమస్యను అధికారులు నిర్లక్ష్యంగా వదిలేసినందున స్థానిక ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.వెంటనే మట్టి కుప్పలను తొలగించి రహదారిని శుభ్రపరచాలని,రాకపోకలకు సౌకర్యం కల్పించాలని ప్రజలు మున్సిపల్ అధికారులను కోరుతున్నారు.



# ఘోర రైలు ప్రమాదం ఆరుగురు మృతి

వరంగల్ జిల్లా/ కాజీపేట, నవంబర్ 4 (ఆకాంక్ష న్యూస్): చతిస్గడ్ లోని బిలాసాపూర్ సమీపంలో మంగళవారం మధ్యాహ్నం ఘోర రైలు ప్రమాదం జరిగింది. బైరాంనగర్ రైల్వే స్టేషన్ వద్ద గూడ్స్ రైలును కోర్బా ప్యాసింజర్ ట్రైన్ ఢీకొనడంతో ఈ దుర్ఘటన చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో ఆరుగురు ప్రయాణికులు అక్కడికక్కడే మృతి చెందగా 25 మందికి పైగా తీవ్రంగా గాయపడ్డారు రైల్వే అధికారులు సహాయక చర్యలు చేపట్టి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించారు.

# ఆరోగ్యం

## షుగర్ వ్యాధిలో కొత్త రకం..భయాందోళనలు పుట్టిస్తున్న





షుగర్ వ్యాధి లేదా డయాబెటిస్ పేరు వింటేనే చాలామంది హడలెత్తిపోతారు. మనదేశంలో కోట్ల మందిని వేధిస్తున్న సమస్య ఇది. ప్రపంచవ్యాప్తంగా ఎక్కువమంది షుగర్ వ్యాధిగ్రస్థులు ఉన్నది కూడా మన దేశంలోనే. అందుకే మనదేశాన్ని వరల్డ్ డయాబెటిస్ రాజధాని అని కూడా పిలుస్తుంటారు. అయితే ఇప్పటిదాకా మనకు తెలిసిన డయాబెటిస్ లేదా మధుమేహం రెండు రకాలు మాత్రమే. టైప్ 1 డయాబెటిస్, టైప్ 2 డయాబెటిస్ గురించి మాత్రమే ఇప్పటిదాకా సామాన్య జనానికి తెలిసేది. అయితే టైప్ 5 డయాబెటిస్ ఇప్పుడు కొత్తగా తెరపైకి వచ్చింది. పోషకాహార లోపం ఉన్న టీనేజర్లు, యువకులను ఎక్కువగా బాధిస్తున్న ఓ కొత్త రకం డయాబెటిస్ ను సైంటిస్టులు గుర్తించారు. ఏప్రిల్ 7,2025 నుంచి ఏప్రిల్ 10 వరకు థాయిలాండ్ రాజధాని బ్యాంకాక్ లో నిర్వహించిన వరల్డ్ డయాబెటిస్ కాంగ్రెస్ 2025 వేదికగా ఇంటర్నేషన్ డయాబెటిస్ ఫెడరేషన్ దీనిని అధికారికంగా టైప్ 5 డయాబెటిస్ గా ప్రకటించింది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటివరకు దాదాపు 2.5 కోట్ల మందికి టైప్ 5 డయాబెటిస్ బారిన పడ్డారని అంచనా. వీరిలో ఎక్కువగా ఆసియా,ఆఫ్రికా దేశాలకు చెందినవాళ్లే ఉన్నట్లు అంచనా. ఆశ్చర్యకరంగా..చాలామందికి ఇన్సులిన్ కూడా అసరం లేకుండా ఉంది. వాస్తవానికి టైప్ 1 డయాబెటిస్ లో ఇంజెక్షన్లు తప్పనిసరి కానీ దీని పరిస్థితి వేరుగా ఉంది.

ఈ రకమైన డయాబెటిస్ ఆసియా, ఆఫ్రికా దేశాల్లో ఎప్పటినుంచో ఉన్నప్పటికీ సరైన అవగాహన లేక చాలామంది దీన్ని టైప్ 1 లేదా టైప్ 2 డయాబెటిస్ గా పొరబడ్డారు. అయితే ఇప్పుడు డాక్టర్ మెరెడిత్ హాక్సిన్ నేతృత్వంలోని పరిశోధనలు ఈ వ్యాధికి ప్రత్యేక గుర్తింపుని తీసుకొచ్చింది. టైప్ 5 డయాబెటిస్ అంటే ఏమిటి? సాధారణంగా దీనిని పోషకాహార లోపం సంబంధిత డయాబెటిస్ అని కూడా అంటారు. చిన్న వయస్సులో సరైన పోషహాకారం అందని బలహీనంగా ఉండే వ్యక్తు..టైప్ 2 డయాబెటిస్ ఊబకాయం,ఇన్సులిన్ నిరోధకతతో ముడిపడి ఉండగా..టైప్ 5 డయాబెటిస్ మాత్రం పోషకాహారం సరిగ్గా లేకపోవడం వల్ల క్లోమం సరిగ్గా డెవలప్ అవకపోవడం వల్ల వస్తుంది. టైప్ 5 డయాబెటిస్ ఉ న్నోళ్లలో ఇన్సులిన్ ఉత్పత్తి తక్కువ ఉంటుంది..అయితే టైప్ 2 డయాబెటిస్ వాళ్లలో ఉండే మాదిరి శరీరం ప్రతిస్పందించకపోవడంలా ఉండదు. అందుకే టైప్ 5 డయాబెటిస్ ఉన్నోళ్లకి ఇన్సులిన్ ఇంజెక్షన్లు అక్కర్లుదు. కేవలం నోటి మెడిసిన్ తోనే దీన్ని కంట్రోల్ చేయవచ్చు.

## మహారాష్ట్ర స్పెషల్ కంద పోహా..








మహారాష్ట్రలో చాలామంది పొద్దున్నే బ్రేక్ ఫాస్ట్ లోకి కంద పోహా తింటుంటారు. దీనిని అటుకుల ఉప్మా అని మన దగ్గర అంటుంటారు. దీనిని బ్రేక్ ఫాస్ట్ గా,డిన్నర్ గా లేదా స్నాక్ గా ఎలా అయినా తినొచ్చు. పిల్లల నుంచి వృద్ధుల వరకు అన్ని వయస్సుల వారికి నచ్చే వంటకం ఇది. ఒక్కసారి టేస్ట్ చేశారంటే మాత్రం మళ్లీ మళ్లీ చేసిపెట్టాలని ఇంట్లోవాళ్లని సతాయించడం గ్యారెంటీ. మహారాష్ట్ర స్పెషల్ కంద పోహాని ఇంట్లో ఎలా తయారుచేసుకోవాలి, దీని తయారీకి ఏమేం పదార్థాలు కావాలో ఇప్పుడు చూద్దాం.

కంద పోహా తయారీకి కావలసిన పదార్థాలు -అటుకులు -బంగాళదుంప -పల్లీలు -ఆయిల్ -నిమ్మరసం -పచ్చిమిర్చి తరుగు -ఉల్లిపాయ తరుగు -కరివేపాకు -కొత్తిమీర తరుగు.

-ఆవాలు -జీలకర్ర -ఇంగువ -పసుపు -ఉప్పు -చక్కెర.

కంద పోహా తయారీ విధానం -ముందుగా 2 కప్పుల అటుకులని జల్లెడలో వేసి బాగా జల్లించుకోవాలి. -తర్వాత అటుకులలో 300 %ఎత్రీ% నీళ్లు పోసి ప్రతి అటుకు తడిచేలా బాగా కలిపి పావుగంటసేపు పక్కన పెట్టుకోండి. ఎక్కువ నీళ్లు పోశారంటే ముద్ద అయిపోతుంది. -తర్వాత స్టవ్ మీద పాన్ పెట్టి అందులో 3 టేబుల్ స్పూన్ ఆయిల్ పోసి వేడి చెయ్యండి. -ఆయిల్ వేడెక్కిన తర్వాత అందులో పావు కప్పు పల్లీలు వేసి తక్కువ మంట మీద ఎర్రగా వేపుకోవాలి. వేగిన పల్లీలను ఓ ప్లేట్ లోకి తీసి పక్కనపెట్టుకోండి.

-తర్వాత అదే నూనెలో 1 టీస్పూన్ ఆవాలు వేసి చిటపటలాడేదాకా వేగాక అందులో 1 టీస్పూన్ జీలకర్ర, 2 పచ్చిమిర్చి సన్నని తరుగు,రెండు చిటికెళ్ల ఇంగువ,2 రెమ్మల కరివేపాకు వేసి వేపుకోవాలి.

-తర్వాత అందులో రెండు ఉల్లిపాయల సన్నని తరుగు వేసి 2 నిమిషాలు వేపుకోవాలి. ఉల్లిపాయలు మరీ మెత్తబడేదాకా వేపకూడదు. -తర్వాత అందులో చెక్కు తీసి చిన్నగా కట్ చేసిన 1 బంగాళదుంప ముక్కలు, చిటికెడు పసుపు, సరిపడా ఉప్పు, ముప్పావు టీస్పూన్ చక్కెర వేసి బంగాళదుంప ముక్కల్లో పచ్చివాసన పోయేదాకా వేపుకోవాలి. -తర్వాత అందులో 3 టేబుల్ స్పూన్ల నీళ్లు పోసి బాగా కలిపి మూతపెట్టి మీడిమం మంటమీద మగ్గనివ్వాలి. దీనికి 7-8 నిమిషాల సమయం పడుతుంది.

-తర్వాత అందులో తడిపి ఉంచుకున్న అటుకులు వేసి మొత్తం కలిసేలా కలుపుకోవాలి. -తర్వాత పాన్ అంచుల వెంట 3 టేబుల్ స్పూన్ల నీళ్లు పోసి కదపకుండా మూతపెట్టి మీడిమం మంటమీద 5-6 నిమిషాలు అలా వదిలేయండి. -తర్వాత స్టవ్ ఆపేసి అందులో వేయించుకున్న పల్లీలు, కొత్తిమీర తరుగు, నిమ్మరసం పిండి బాగా కలపండి. అంతే కంద పోహా రెడీ.

## కూరగాయలే అవసరం లేని రాయలసీమ స్పెషల్ ఎండుమిర్చి పప్పు..





రాయలసీమ అంటే చాలామందికి అక్కడివాళ్లు చేసే మర్యాదలు, ఫ్యాక్షన్ వంటివి మనసులో మెదలుతూ ఉంటాయి. ఇప్పుడైతే అక్కడ ఫ్యాక్షన్ కనుమరుగైందని చెప్పొచ్చు. రాయలసీమ అంటే వంటలకు కూడా చాలా చాలా ఫేమస్. రాయలసీమలో పుట్టినవాళ్లకి మిగతా ప్రాంతం వాళ్లకన్నా కొంచెం ఎక్కువగానే పౌరుషం ఉంటుందని సహజంగా అంటుంటారు. అయితే చాలామంది సీమ ప్రజలు దీనికి తాము తినే ఫుడ్ కారణమని కూడా చెబుతుంటారు. రాయలసీమలో చాలామంది తరుచుగా తినే ఎండుమిర్చి పప్పు మీరెప్పుడైనా తిన్నారా? తినకపోతే ఖచ్చితంగా ట్రై చేసి తీరాల్సిందే. అన్నం లేదా జొన్న రొట్టెలలో రాయలసీమ స్టైల్ లో తయారుచేసే ఎండుమిర్చి పప్పుని కలుపుకుని తింటుంటే స్వర్గమే. రాయలసీమ స్పెషల్ ఎండుమిర్చి పప్పు ఇంట్లోనే తయారుచేసుకోడానికి కావలసిన పదార్థాలు,తయారీ విధానం ఇక్కడ చూడండి.

ఎండుమిర్చి పప్పు తయారీకి కావలసిన పదార్థాలు -ఆయిల్ -కందిపప్పు -చింతపండు -ఉల్లిపాయ -ఎండుమిర్చి -ఆవాలు -ధనియాలు -వెల్లుల్లి -శెనగపప్పు -మినపప్పు -జీలకర్ర -పసుపు -చింతపండు -కరివేపాకు -కొత్తిమీర.

ఎండుమిర్చి పప్పు తయారీ విధానం -ముందుగా కుక్కర్ 1 టేబుల్ స్పూన్ ఆయిల్ వేడి చేసి అందులో అరకప్పు కండిపప్పు వేసి మంచి సువాసన వచ్చేదాకా వేయించండి. -తర్వాత అందులో 1 ఉల్లిపాయ తరుగు, అర టీస్పూన్ జీలకర్ర, పావు టీస్పూన్ పసుపు, కొద్దిగా చింతపండు, 10-12 కారంగా ఉండే ఎండుమిర్చి ముక్కలు వేసి వేయించండి.

-కొద్దిగా ఉల్లిపాయలు,ఎండుమిర్చి వేగినత తర్వాత అందులో రెండున్నర కప్పుల నీళ్లు పోసి మూతపెట్టి మీడియం మంటమీద 5 విజిల్స్ వచ్చేదాకా ఆగండి. -తర్వాత మూతతీసి దానిని పప్పు గుత్తితో మెత్తగా మాష్ చేయాలి. -తర్వాత స్టవ్ మీద బాండీ పెట్టి అందులో 2 టేబుల్ స్పూన్ల నెయ్యి లేదా నూనె వేడి చేసి అందులో పావు చెంచా మెంతులు వేసి ఎర్రగా వేయించాలి. -మెంతులు వేగి తర్వాత అందులో అర టీస్పూన్ ఆవాలు, అర టీస్పూన్ నలిపిన ధనియాలు, 5 కచ్చిపచ్చిగా దంచిన వెల్లుల్లి, 1 టీస్పూన్ శెనగపప్పు, 1 టీస్పూన్ మినపప్పు, అర టీస్పూన్ జీలకర్ర, 1 రెబ్బ కరివేపాకు వేసి తాళింపు ఎర్రగా వేపుకోవాలి. -తర్వాత మెత్తగా మాష్ చేసిన పప్పుని తాళింపు బాండీలో వేసుకొని,ఇందులోని రుచికి సరిపడా ఉప్పు వేసి బాగా కలపండి. -తర్వాత కొద్దిగా కొత్తిమీర చల్లి దించుకోవడమే. అంతే ఎండుమిర్చి పప్పు రెడీ. పప్పు మరీ గట్టిగా అనిపిస్తే కొంచెం వేడి నీళ్లు కలుపుకోండి.

## అలేఖ్య చిట్టి పికిల్స్ చికెన్ పచ్చడి ఎలా చేసుకోవాలో తెలుసా?



చికెన్ పచ్చడి తయారీకి కావాల్సిన పదార్థాలు బోన్‌లెస్ చికెన్ - 1 కేజీ నూనె - 1/2 కేజీ అల్లం వెల్లుల్లి పేస్ట్ - 5 టేబుల్ స్పూన్లు ఉప్పు - 50 గ్రాములు పసుపు - 1 టీ స్పూన్ కారం - 50 గ్రాములు (లేదా మీ రుచికి తగినంత) మెంతి పొడి - 1 టేబుల్ స్పూన్ ఆవాల పొడి - 2 టేబుల్ స్పూన్లు నిమ్మరసం - 3 టేబుల్ స్పూన్లు వెల్లుల్లి రెబ్బలు - 8-10 (చిన్నగా కట్ చేసుకోవాలి) కరివేపాకు - కొద్దిగా ఆవాలు - 1 టీ స్పూన్


చికెన్ పచ్చడి తయారీ విధానం: చికెన్ పచ్చడి తయారీకి ముందుగా మంచి, బోన్ లెస్ చికెన్ తీసుకోవాలి. ఈ చికెన్‌ను శుభ్రంగా కడుక్కొని చిన్న చిన్న ముక్కలుగా కట్ చేసుకోవాలి. ముక్కలన్నీ సమాంతరంగా ఉండేలా చేసుకోవాలి. అలాంటప్పుడే చికెన్ పచ్చడి తయారైన తరువాత ముక్కలు సరిగ్గా దంతాల కింద తగులుతాయి. అలాగే తిన్న ఫీలింగ్ కలుగుతుంది.

ఇప్పుడు ఒక గిన్నె తీసుకొని చిన్న చిన్నగా కట్ చేసుకున్న చికెన్ ముక్కలను అందులో వేసుకోవాలి. ఇప్పుడు అందులో ఉప్పు, పసుపు వేసుకొని బాగా కలుపుకొని పక్కన పెట్టుకోవాలి. ఇప్పుడు ఒక మందపాటి కడాయి తీసుకొని అందులో చికెన్ వేపుకోవడానికి సరిపడా నూనె పోసుకోవాలి. నూనె బాగా వేడయ్యాక.. అందులో చికెన్ ముక్కలను వేసుకొని వేయించుకోవాలి. ఆ చికెన్ ముక్కలు దోరగా, క్రిస్పీగా ఉండే విధంగా వేయించుకోవాలి.

ఇప్పుడు అదే నూనెలో ఆవాలు వేసుకోవాలి. ఆవాలు చిటపటలాడిన తరువాత అందులో కరివేపాకు, వెల్లుల్లి రెబ్బలు వేసుకోవాలి. ఆ తరువాత అల్లం పేస్ట్ వేసుకొని, అది పచ్చి వాసన పోయే వరకు బాగా వేయించుకోవాలి.

ఇప్పుడు అందులో ఫ్రై చేసి పెట్టుకున్న చికెన్ ముక్కలను వేసుకోవాలి. అలాగే ఇప్పుడు దానిపై ఉప్పు, కారం, మెంతుల పొడి, ఆవాల పొడి వేసుకొని బాగా కలుపుకోవాలి. ఆ మసాలాలు అంతా చికెన్‌కు పట్టుకునే విధంగా బాగా కలుపుకుంటూ ఉండాలి. ఆ తరువాత దానిపై ఒక నిమ్మకాయను కోసి దాని రసాన్ని పోసుకోవాలి. ఇప్పుడు మరోసారి బాగా కలిపి గ్యాస్ ఆఫ్ చేసుకొని పచ్చడిని కిందకు దించుకోవాలి. పచ్చడి పూర్తిగా చల్లారిన తరువాత దానిని ఒక సీసాలో నిల్వ చేసుకోవాలి. అంతే ఎంత రుచికరమైన అలేఖ్య చిట్టి పికిల్స్ ఫేమస్.. చికెన్ పచ్చడి సిద్ధమైనట్లే. ఈ స్టోరీలో మేము ఎవరినీ కించపరచడం లేదు. కేవలం వినోదం కోసం, మరియు మీకు చికెన్ పచ్చడిని ఎలా చేసుకోవాలి అనేది వివరించాము అంతే. ఇది కేవలం ఎడ్యుకేషన్ పర్పస్ కోసం మాత్రమే. ఎవరినీ కించపరిచేందుకు కాదు.

# సినిమా న్యూస్



## 'గర్ల్‌ఫ్రెండ్' సేఫ్..
## కానీ రష్మికకు ఇదే అసలైన టెస్ట్!




'ది గర్ల్‌ఫ్రెండ్' సినిమాతో నేషనల్ క్రష్ రష్మిక మందన్న నవంబర్ 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. రాహుల్ రవీంద్రన్ దర్శకత్వంలో వస్తున్న ఈ సినిమా, రిలీజ్‌కు ముందే బిజినెస్ వర్గాల్లో హాట్ టాపిక్‌గా మారింది. సినిమా కంటెంట్ ఎలా ఉన్నా, నాన్ థియేట్రికల్ రైట్స్ రూపంలో మేకర్స్ ఇప్పటికే సేఫ్ జోన్‌లోకి వచ్చేసినట్లు గట్టిగా టాక్ నడుస్తోంది. రష్మికకు ఉన్న పాన్ ఇండియా క్రేజ్, గీతా ఆర్ట్స్ లాంటి పెద్ద బ్యానర్ వాల్యూ ఈ డీల్స్‌కు బాగా ప్లస్ అయ్యాయి. ఇండస్ట్రీ వర్గాల సమాచారం ప్రకారం, ది గర్ల్‌ఫ్రెండ్ నాన్ థియేట్రికల్ బిజినెస్ చాలా సాలిడ్‌గా క్లోజ్ అయిందట. ఈ సినిమా డిజిటల్ రైట్స్‌ను నెట్‌ఫ్లిక్స్ ఏకంగా 14 కోట్లకు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. దీనికి అదనంగా, శాటిలైట్ రైట్స్ ద్వారా మరో 4 కోట్లు, ఆడియో రైట్స్ ద్వారా 3 కోట్లు.. ఇలా మొత్తం మీద రిలీజ్‌కు ముందే మేకర్స్ టేబుల్‌పైకి 21 కోట్లు వచ్చేశాయని టాక్ వస్తోంది.?ఈ లెక్కన సినిమా ఆల్రెడీ ప్రాఫిట్ జోన్‌లోనే ఉంది. కానీ, ఇక్కడే అసలు ఛాలెంజ్ మొదలైంది. ఈ బిజినెస్ అంతా రష్మిక స్టార్‌డమ్ మీదే జరిగిందా లేక ఆమె నటించిన గత సినిమాల సక్సెస్ మీద జరిగిందా అనేది పెద్ద ప్రశ్న. ఎందుకంటే, రష్మిక రీసెంట్ కెరీర్ గ్రాఫ్ చూస్తే, ఆమె ట్రాక్ రికార్డ్ చాలా స్ట్రాంగ్‌గా కనిపిస్తుంది. ?'పుష్ప 2' సినిమా బాక్సాఫీస్ వద్ద 1700 కోట్లకు పైగా వసూలు చేసింది. ఆ తర్వాత ఆమె నటించిన 'చావా' 800 కోట్లు, 'కుబేర' 100 కోట్లకు పైగా రాబట్టాయి. ఈ మూడు సినిమాలూ బ్లాక్‌బస్టర్లే. కానీ, ఈ భారీ విజయాలన్నీ ఆయా హీరోల (అల్లు అర్జున్, విక్కీ కౌశల్, ధనుష్) స్టార్‌డమ్, డైరెక్టర్ల కంటెంట్ వంటి విషయాలు చాలానే హెల్ప్ అయ్యాయి. ?ఇక రీసెంట్‌గా వచ్చిన రొమాంటిక్ హారర్ కామెడీ తమ్మ సినిమాకు రష్మికనే మెయిన్ అట్రాక్షన్ అయినా, బాక్సాఫీస్ దగ్గర మాత్రం ఆశించినంతగా ఆడలేదు. ఇక ఇప్పుడు 'ది గర్ల్‌ఫ్రెండ్' మీదే అందరి ఫోకస్ పడింది. ఈ సినిమాలో హీరో ఉన్నా, ప్రమోషన్ల భారం మొత్తం రష్మిక మీదే ఉంది. నాన్ థియేట్రికల్ రైట్స్‌తో మేకర్స్ సేఫ్ అయ్యారు. కానీ, రష్మిక తన సోలో క్రేజ్‌తో మొదటిరోజు టికెట్లు తెంచగలదా లేదా అనేది ఈ సినిమాతో ప్రూవ్ అవ్వాలి. మొదటి రోజు మౌత్ టాక్ బాగుంటేనే సినిమా నిలదొక్కుకునే అవకాశం ఉంటుంది.

## ఆ నెపో కిడ్స్‌కు అయినా డెబ్యూ కలిసొస్తుందా?



ఏ ఇండస్ట్రీలో అయినా సరే నెపోటిజం ఉంటుందని ఎలాంటి బ్యాక్ గ్రౌండ్ లేకుండా ఇండస్ట్రీకి వచ్చిన వాళ్లు తరచూ కామెంట్స్ చేస్తూ ఉంటారు. అయితే ఈ నెపోటిజం బాలీవుడ్ లో కాస్త ఎక్కువగా ఉంటుంది. ఈ విషయంలో ఎప్పటికప్పుడు విమర్శలు వస్తున్నప్పటికీ నెపో కిడ్స్ మాత్రం అవేమీ పట్టించుకోకుండా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇస్తూనే ఉన్నారు. సైయారాతో సక్సెస్ అందుకున్న అహాన్ పాండే బాలీవుడ్ లో ఇప్పటికే పలువురు స్టార్ల కిడ్స్ ఇండస్ట్రీలోకి రాగా, ఈ ఏడాదిలో మరికొందరు నెపో కిడ్స్ అరంగేట్రం చేశారు. కేవలం సిల్వర్ స్క్రీన్ పైనే కాకుండా ఓటీటీలోకి కూడా ఎంటరై తమ లక్ ను టెస్ట్ చేసుకున్నారు. అయితే ఈ ఇయర్ అరడజనుకు పైగా నెపో కిడ్స్ బాలీవుడ్ ఇండస్ట్రీలోకి ఎంటరవగా, వారిలో అహాన్ పాండే మినహా మరెవరికీ సక్సెస్ దక్కలేదు. సైయారా సినిమాతో అహాన్ పాండే సూపర్ హిట్ ను అందుకోగా, బాలీవుడ్ సీనియర్ నటుడు అజయ్ దేవగణ్ మేనల్లు అమన్ దేవగన్, రషా తదానీ ఆజాద్ మూవీతో ప్రేక్షకుల ముందుకొచ్చి ఆ సినిమాతో ఫ్లాపు ను అందుకున్నారు. ఇక ఇప్పటికే డిజిటల్ స్క్రీన్ పై లాంచ్ అయిన ఆమిర్ ఖాన్ కొడుకు జునైద్ ఖాన్, జాన్వీ కపూర్ చెల్లి ఖుషీ కపూర్ లవ్ టుడే సినిమాకు రీమేక్ గా లవ్ యాపాను చేయగా ఆ సినిమా కూడా బాక్సాఫీస్ వద్ద బోల్తా పడింది. వీరు కాకుండా షారుఖ్ కొడుకు ఆర్యన్ ఖాన్ డైరెక్టర్ గా, సైఫ్ అలీ ఖాన్ కొడుకు ఇబ్రహీం అలీ ఖాన్ ఓటీటీ ఎంట్రీతో సరిపెట్టారు. ఆల్రెడీ వచ్చిన నెపో కిడ్స్ సిట్యుయేషన్స్ ఇలా ఉంటే మరికొందరు నెపో కిడ్స్ తమ లక్ ను టెస్ట్ చేసుకోవడానికి రెడీ అవుతున్నారు. వారిలో అమితాబ్ మనవడు అగస్త్యా నంద, అక్షయ్ కుమార్ మేన కోడలు సిమర్ భాటియా ఉన్నారు. మరి వీరి డెబ్యూ ఎలా జరుగుతుందో చూడాలి.

## మాస్ ఫార్ములా జాన్వీకి వర్కౌట్ అయ్యేనా?



అతిలోక సుందరి శ్రీదేవి ముద్దుల తనయ జాన్వీకపూర్ బాలీవుడ్ కి ఎలాంటి రోల్స్ తో లాంచ్ అయిందో తెలిసిందే అక్కడి ట్రెండ్ కి తగ్గ కథలు, పాత్రలు ఎంచుకుని ప్రయాణం మొదలు పెట్టింది. ఇప్పటి వరకూ చేసిన పాత్రలన్నీ క్లాసిక్ రోల్స్ గానే కనిపిస్తున్నాయి. తొలి సినిమా ధడక్- లో ప్యూర్ లవ్ స్టోరీలో కనిపించింది. ప్రేమ కోసం పరితపించే గాళ్ పాత్రలో అలరించింది. ఆ తర్వాత జాన్వీ పోషించిన పాత్రలన్నీ మరింత క్లాసిక్ గా కనిపిస్తాయి. మధ్యలో గుంజన్ సక్సేనా: ది కార్గిల్ గాళ్‌లో ఓ కొత్త తరహా పాత్రతో విమర్శకుల ప్రశంసలందుకుంది. మొత్తంగా జాన్వీ బాలీవుడ్ కెరీర్ ఇంత వరకూ చూసుకుంటే క్లాసిక్ రోల్సే హైలైట్ అవుతాయి. అయితే అందుకు భిన్నంగా సౌత్ లో అమ్మడి ప్రయాణం మొదలైందని చెప్పొచ్చు. తొలి సినిమా దేవరలో మాస్ గాళ్ పాత్రలో అలరించింది. తంగ పాత్రలో అమ్మడు మాస్ గా హైలైట్ అయింది. అమ్మడి ఆహార్యం, యాస భాషలు తనకే కొత్త అనుభూతిని పంచాయి. ప్రస్తుతం పెద్దిలో నటిస్తోంది. ఇందులో అమ్మడు మోడ్రన్ మాస్ అమ్మాయి గా కనిపించబోతుంది. ఇప్పటికే రిలీజ్ అయిన ఫస్ట్ లుక్ పోస్టర్తో జాన్వీ పాత్ర ఎలా ఉంటుందన్నది ఓ ఐడియా వచ్చింది. అచ్చియమ్మ అనే పాత్రలో కనిపించబోతుంది. జాన్వీ లాంటి అందమైన అమ్మాయి ఏకంగా 50 ఏళ్లు వెనక్కి వెళ్లి మరీ అచ్చియమ్మ అనే పేరు పెట్టాడంటే? పాత్ర కూడా ఆ పేరుకు తగ్గట్టే ఉంటుందని తెలుస్తోంది. ఈ సినిమా కూడా పీరియాడిక్ నేపథ్యంతో కూడుకున్నదే. చరణ్ ఊర మాస్ లుక్.. ఎంచుకున్న క్రీడా నేపథ్యం..అందులో హీరో ఆట తీరు చూస్తుంటే? పక్కా మాస్ బొమ్మగా చెప్పొచ్చు. జాన్వీ పాత్ర కూడా అలాగే ఉంటుంది. చరణ్ ప్రియురాలి పాత్రలో జాన్వీ కనిపించనుంది. చరణ్ మాస్ ఎలివేషన్ ఎలా ఉంటుందో ? చెప్పాల్సిన పనిలేదు. ఆ పాత్రను జాన్వీ 100 శాతం మ్యాచ్ చేయాలి. ఈ విషయంలో దర్శకుడు బుచ్చిబాబు ఎగ్జిక్యూషన్ ఎలా ఉంటుంది? అన్నది చూడాలి. సుకుమార్ స్కూల్ నుంచి వచ్చిన దర్శకుడు కావడంతో? ఆ విషయంలో ఎక్కడా తగ్గడు అనే అంచనాలు బలంగా ఉన్నాయి. మరి మాస్ ఎలివేషన్ జాన్వీకి మార్కెట్ లో ఎలాంటి ఐడెంటిటీ తీసుకొస్తుందా? అన్నది చూడాలి. ఇలాంటి పాత్రతో కనెక్ట్ అయితే రెండు రకాల ఉపయోగాలున్నాయి. టాలీవుడ్ సహా కోలీవుడ్ లో కూడా అమ్మడికి అవకాశాలు సులభం అవుతాయి.

## ఆ కటౌట్ కి తగ్గ క్యారెక్టర్ పడుతుందా?



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ లైనప్ చూస్తే, ప్రతీ సినిమా ఒకదానికొకటి సంబంధం లేకుండా డిఫరెంట్ జానర్స్‌లో ఉన్నాయి. ఇప్పటికే కల్కిలో కర్ణుడిగా కాస్త సర్ ప్రైజ్ చేసి సలర్ లో హై వోల్టేజ్ గా కనిపించాడు. ఇక రాజా సాబ్ (హారర్ కామెడీ), 'ఫౌజీ' (రొమాంటిక్ వార్ డ్రామా).. లైన్ గా వేటికవే భిన్నంగా ఉన్నాయి. కానీ, ఫ్యాన్స్‌కు మాత్రం ఏదో ఒక వెలితి. రీసెంట్‌గా 'బాహుబలి: ది ఎపిక్' రీ రిలీజ్ చూశాక ఆ వెలితి ఏంటో అందరికీ మళ్లీ గుర్తొచ్చింది. అదే ప్రభాస్‌లోని 'ఫైర్'. 'బాహుబలి' తర్వాత ప్రభాస్ చాలా సినిమాలు చేసినా, ఆ సినిమాల్లోని క్యారెక్టర్లు చాలా వరకు సాఫ్ట్‌గా, 'డార్లింగ్' ఇమేజ్‌కు దగ్గరగా ఉన్నాయి. సలార్ లో హై వోల్టేజ్ యాక్షన్ ఉన్నా ఏమోషన్ మిస్సయ్యింది. కానీ ఫ్యాన్స్ మిస్ అవుతున్నది ఆ 'కటౌట్'కు తగ్గ కసి, ఆ 'రెబెల్ స్టార్' అనే బిరుదుకు న్యాయం చేసే ఇంటెన్సిటనీ అలాగే హై వోల్టేక్ ఎమోషన్ ని. ఈమధ్య కాలంలో ఏ క్యారెక్టర్ కూడా ఆ ఆకలిని పూర్తిగా తీర్చలేకపోయాయి. ఇప్పుడు, ఆ ఆకలిని తీర్చడానికే, ప్రభాస్‌లోని ఆ 'బీస్ట్'ను నిద్రలేపడానికి సరైన డైరెక్టర్ దొరికాడు. ఆ డైరెక్టర్ మరెవరో కాదు, 'అర్జున్ రెడ్డి', 'యానిమల్' సినిమాలతో ఇండస్ట్రీ రూల్స్ మార్చేసిన సందీప్ రెడ్డి వంగా. సందీప్ హీరోలు చాలా బోల్డ్‌గా, మొహమాటం లేకుండా, పూర్తి రా..గా, వయొలెంట్‌గా ఉంటారు. ఇప్పుడు అలాంటి డైరెక్టర్ చేతిలో, ప్రభాస్ లాంటి భారీ కటౌట్ పడితే ఎలా ఉంటుందన్న ఊహే ఫ్యాన్స్‌కు పూనకాలు తెప్పిస్తోంది. సందీప్, ప్రభాస్‌తో తీస్తున్న 'స్పిరిట్' సినిమా అనౌన్స్ అయినప్పటి నుంచే, ఇది రొటీన్ సినిమా కాదని ఫిక్స్ అయిపోయారు. ఇండస్ట్రీ టాక్ ప్రకారం, సందీప్ ఈ సినిమాతో 'రెబెల్ స్టార్' అనే పదానికి అసలైన అర్థం చూపించబోతున్నాడట. ఇది ఒక ఎమోషనల్ వైల్డ్ యాక్షన్ డ్రామాగా ఉండబోతోంది. రీసెంట్‌గా రిలీజ్ వాయిస్ ఆడియో టీజర్ కూడా ఆ వైల్డ్ మూడ్‌ను కన్వే చేసింది. ప్రభాస్‌కు ఉన్న సాఫ్ట్ ఇమేజ్‌ను బ్రేక్ చేసి, 'స్పిరిట్'తో అతని ఇమేజ్‌ను పూర్తిగా హైలెట్ చేయాలని సందీప్ ప్లాన్. ఇది చాలా పెద్ద ఛాలెంజ్. 'యానిమల్'లో రణబీర్‌ను చూసి షాక్ అయిన ఆడియెన్స్, ఇప్పుడు ప్రభాస్‌ను ఇంత ఫెరోషియస్ అవతార్‌లో చూసి తట్టుకోగలరా? అనేది పెద్ద ప్రశ్న. కానీ, సందీప్ ఎమోషనల్ ఫ్లాష్‌బ్యాక్ చాలా బలంగా ఉంటుందని, అది హీరో క్యారెక్టర్‌ను జస్టిఫై చేస్తుందని అంటున్నారు. మొత్తానికి, 'రాజా సాబ్', 'ఫౌజీ' ఉన్నా, 2027లో రానున్న 'స్పిరిట్' కోసమే ఫ్యాన్స్ వెయిటింగ్. ఈ సినిమాలో త్రిప్తి దిమ్రి హీరోయిన్ గా నటించనున్న విషయం తెలిసిందే. ఇక 'బాహుబలి' తర్వాత ప్రభాస్‌లో మిస్సయిన ఆ స్పార్క్‌ను సందీప్ వంగా తిరిగి రగిలిస్తే, పాన్ ఇండియా బాక్సాఫీస్ మరోసారి షేక్ అవ్వడం ఖాయం.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com